తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

01 ఆగష్టు 2024

సంపుటి : 02

సంచిక : 57

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

- ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే

తరంగాలు -హైదరాబాద్,

తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. ఆయనతో ప్రమాణం చేయించారు. రాజ్‌భవన్‌లో జరిగిన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి తదితరులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార అనంతరం సిఎం రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం మంత్రులు, పలువురు నేతలు అభినందనలు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. తరవాత గవర్నర్‌తో సిఎం,

-మిగతా 2 లో

# కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫిషియల్



### సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్

బతుకమ్మ చీరల పేరుతో సూరత్ చీరల్లో కమిషన్

నిఖత్ జరీన్‌కు ఉద్యోగం అంటూ మోసం చేశారు

సమగ్ర ప్రణాళికతో హైదరాబాద్ అభివృద్ధి

స్కిల్ వర్సిటీ..స్పోర్ట్స్ వర్సిటీల ఏర్పాటు

యువతను తీర్చిదిద్దేలా ప్రణాళికలు

ముచ్చర్లను మరో నగరంగా అభివృద్ధి

ఫార్మా విలేజీలను తీర్చిదిద్దుతాం

చీల్చి చెండాడుతానంటే బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌తో వచ్చా


అసెంబ్లీలో కెటిఆర్ వ్యాఖ్యలపై రేవంత్ ఘాటు సమాధానం

తరంగాలు - హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై వాడీ వేడీ చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటలు తారాస్థాయికి చేరుకున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటైర్లు కురిపించారు. అలాగే రాష్ట్ర బడ్జెట్‌పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా సీఎం ఆగ్రహం వ్యక్తం

-మిగతా 2 లో

## తెలంగాణలో రైతురుణ మాఫీ



### హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్‌లో రాహుల్ పోస్ట్

తరంగాలు-న్యూఢిల్లీ,

తెలంగాణలో ప్రస్తుతం రైతు రుణాల మాఫీ పండుగ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. తెలంగాణలో రైతుల పంట రుణాలను మాఫీ చేయడంపై రాహుల్

-మిగతా 2 లో




## రాజకీయ చర్చలతో దద్దరిల్లిన అసెంబ్లీ

- ఫిరాయింపులపై సబితతో ఫిర్యాదును ప్రస్తావించిన సీతక్క
- తనను టార్గెట్ చేస్తున్నారంటూ సబిత ఆగ్రహం
- సబిత మోసం చేసింది నిజమే అన్న సిఎం రేవత్
- కాంగ్రెస్‌ను మోసం చేసిన ఘనత మీదే అన్న భట్టి
- దళితుడు విపక్షనేత కాకుండా చేశారని ఆగ్రహం

తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మాటల యుద్ధంతో ద్దరిల్లింది. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చలో రాజకీయాలుఎ చోటు చేసుకున్నాయి. మొదట.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులుగా సుమారు గంటకుపైగానే సభ నడవగా ఆ తర్వాత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రస్తావన వచ్చింది. సభలో పార్టీ మార్పులపై వాడి వేడిగా చర్చ నడుస్తుండగా పెద్ద రచ్చే అయ్యింది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఇద్దరూ కౌంటర్ల వర్షం కురిపించారు.మంత్రి సీతక్క భారాసపై

-మిగతా 2 లో



## యూపిపిఎస్సీ ఛైర్‌పర్సన్‌గా ప్రీతి సూదాన్

నేడు బాధ్యతలు స్వీకరించనున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ,

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నూతన ఛైర్‌పర్సన్‌గా ప్రీతి సుదాన్ నియమితులయ్యారు. 2025, ఏప్రిల్ 29వ తేదీ వరకు లేకుంటే.. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆమె ఈ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుతం యూపీఎస్సీ సభ్యురాలిగా ఆమె కొనసాగుతున్నారు.

-మిగతా 2 లో

# బట్ట కాల్చి మీద వేసేలా కాంగ్రెస్ పాలన

- అరచేతిలో స్వర్గం చూపేలా బడ్జెట్
- అనిశ్చితి నుంచి అభివృద్ధి దిశగా పదేళ్ల పాలన
- అప్పులే కాదు..సంపద సృష్టించి ఇచ్చాం
- కరోనాతో కొంత ఇబ్బంది పడ్డ మాట వాస్తవం
- ద్రవ్య వినిమయ చర్చలో కెటిఆర్



తరంగాలు-హైదరాబాద్,

కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం చూపించింది.. బడ్జెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం పెట్టిందని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నిప్పులు చెరిగారు. శాసనసభలో ద్రవ్య వినిమయం బిల్లుపై చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. పదేండ్ల నాడు జూన్ 2014లో ఒక అనిశ్చిత పరిస్థితి ఉండేది. కానీ ఈ

-మిగతా 2 లో

## సబితకు ఎలాంటి అగౌరవం జరగలేదు

ఆమె వల్ల కాంగ్రెస్‌కే అగౌరవం జరిగింది

సభలో జరిగిన వ్యవహారంపై సబిత తీరు అన్యాయం

మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యేల విమర్శలు




తరంగాలు-హైదరాబాద్,

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సహా పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యలు విమర్శించారు.

-మిగతా 2 లో

# హైదరాబాద్‌కు భారీ వర్షం ముప్పు



### ఆగస్ట్ నెలలో అతి వర్షాలు

### ఐఎండీ అధికారుల హెచ్చరిక

తరంగాలు-హైదరాబాద్,

భాగ్యనగరానికి వరదల ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. జులైలో భారీ వర్షాలతో అల్లాడిన హైదరాబాద్ వాసులకు మరో గండం పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు. ఆగస్టు నెలలో సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అధికారులు బుధవారం తెలిపారు. ముఖ్యంగా ఆగస్టు చివరిలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వారు అంచనా వేస్తున్నారు. ఆగస్టు 15 నుంచి 30 మధ్యకాలంలో రికార్డు

-మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్

(మొదటి తరువాయి)

చేశారు. కాంగ్రెస్ బడ్జె అన్ని వర్గాలను మోసం చేసిందని... అందరినీ వెన్నుపోటు పొడిచిందని.. ఈ ప్రభుత్వాన్ని చీల్చిచెండాడుతా అంటూ కేసీఆర్ హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనిపై సిఎం రేవంత్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఎన్నికలై పోయాయి, ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించండి. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే.. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకుని వచ్చా అంటూ సీఎం సెటైర్ విసిరారు. అలాగే... కేటీఆర్‌కు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌లకు పోలిక ఉందని.. కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్, సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్ అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కు ఓపిక, సహనం ఉండాలని సలహా ఇచ్చారు. కేటీఆర్‌కు అనుకోకుండా పదవి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. సభను తప్పుదోవ పట్టించటానికి కేటీఆర్‌కు ఇచ్చిన సమయాన్ని వినియోగించు కోవడానికి చూస్తున్నారని మండిపడ్డారు. సూచనల రూపంలో మోసాన్ని ప్రజల మెదళ్లలో కుక్కే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల మీ పాలనలో మీ అనుభవాలు మీకు ఉన్నాయి.. ప్రజలకు అనుభవాలు ఉన్నాయి. మీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు అధికారం ఇచ్చారు అని అన్నారు. పది నెలలు నిండని ప్రభుత్వంపై వందల ఆరోపణలు చేస్తున్నారన్నారు. బతుకమ్మ చీరలు సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేశారా? సూరత్ నుంచి తెచ్చారా? అని ప్రశ్నించారు. బతుకమ్మ చీరల పథకంలో అవినీతి జరిగిందన్నారు. నేత కార్మికులకు పని కల్పించామంటూ అబద్దాలు చెప్పారని తెలిపారు. బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే తాము చెల్లించామన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినామీలకు అప్పగించారని.. సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కమిషన్ కొట్టేశారని ఆరోపించారు. ఎయిర్ పోర్టుకు ఎంఎంటీఎస్ సౌకర్యం కల్పిస్తామని కేంద్రం చెబితే వద్దని కేసీఆర్, కేటీఆర్ తిరస్కరించారన్నారు. ఎంఎంటీఎస్‌ను విమానాశ్రయం వరకు వేస్తామంటే అనుమతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. దీనివెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికి తెలియాలన్నారు. తామెప్పుడు పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పలేదని... హుస్సేన్‌సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లలాగా మార్చుతామనలేదని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యునివర్సిటీ రేపు ప్రారంభిస్తామన్నారు. టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నామని... ప్రపంచస్థాయి వైద్యం హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏషియన్ గేమ్స్ నిర్వహించిన హైదరాబాద్‌లో అన్ని స్టేడియంలు,ఆట స్థలాలు తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయన్నారు. ఒలింపిక్స్‌లో కాంస్యం వస్తేనే వందకోట్ల మంది సంబరపడే పరిస్థితి ఉందన్నారు. నిఖత్ జరీన్‌కు ఉద్యోగం ఇస్తామని చెప్పి గత బీఆర్ఎస్ సర్కార్ ఇవ్వలేదని మండిపడ్డారు. మహమ్మద్ సిరాజ్‌కు గ్రూప్1 ఉద్యోగం ఇస్తున్నామని తెలిపారు. ఫార్మాసిటీ అని వాళ్లన్నారని.. తాము ఫార్మా విలేజ్‌లు అంటున్నామని తెలిపారు. వేలఎకరాల్లో ఫార్మా కంపెనీలు పెడితే ఆ ప్రాంతమంతా కలుషితం అవుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సికింద్రాబాద్, హైదారాబాద్, సైబరాబాద్‌లతో పాటు నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చర్లలో గొప్ప నగరం సృష్టిస్తున్నామని వెల్లడించారు. ముచ్చర్లలో నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మన భవిష్యత్ నగరంగా ముచ్చర్ల కాబోతుందన్నారు. మెట్రో సౌకర్యం కూడా కల్పిస్తాం పెట్టుబడులు ఎవరు పెట్టాలన్నా ముచ్చర్లకి రావాలని కోరారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఒక్క పాలసీ ఏమైనా ఉందా? అంటూ ప్రశ్నించారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీ, ఐటీ, ఎక్సైజ్ పాలసీలు తీసుకొస్తామని సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# బట్ట కాల్చి మీద వేసేలా కాంగ్రెస్ పాలన

(మొదటి తరువాయి)

రోజు గర్వంగా చెప్పొచ్చు. సభకు ఇచ్చిన సోషియో ఎకానమిక్ అవుట్ లుక్‌లో తెలంగాణ గొప్ప రాష్ట్రంగా ఎదిగిందని పేర్కొన్నారు. 2022 మార్చి 15న ఇదే సభలో ప్రతిపక్ష హోదాలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం అయినప్పటికీ ప్రతి సంవత్సరం సంపద సృష్టిస్తున్నారు. రాష్ట్రాన్ని కరోనా అతాలకుతలం చేసినప్పటికీ ఆ దాడిని తట్టుకోని ఉత్పత్తిని, సంపదను పెంచడం జరిగిందన్నారు. అక్కడ కూర్చోగానే స్వరం మారింది. అయినప్పటికీ వారు ఇచ్చిన అవుట్ లుక్‌లోనే అన్ని విషయాలు వివరంగా చెప్పారు. ఇందులో వాస్తవాలు బయటపడ్డాయని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భారతదేశాన్ని సాదుతున్న రాష్టాల్లో ఒకటి. ఉద్యమాలతో ఉదయించిన తెలంగాణ.. ఉజ్వల తెలంగాణగా ఎదుగుతుంది. ఇందులో రెండో మాట అవసరం లేదు. ఇప్పుడు ఎన్నికలు లేవు. నాలుగున్నరేండ్ల పాటు కలిసిమెలిసి పని చేసుకోవాలి. మీకు ప్రజలు అవకాశం ఇచ్చారు. డిసెంబర్ 3న చెప్పాం.. పదేండ్లు అధికారం ఇచ్చిన ప్రజలకు రుణపడి ఉంటామన్నాం. ప్రతిపక్ష పార్టీగా ఈ రాష్ట్ర ప్రజల బాగు కోరుతూ మీరు తీసుకునే నిర్ణయాత్మక నిర్ణయాలకు సహకారం అందిస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. మొన్న కాంగ్రెస్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో.. శుష్క ప్రియాలు ..శూన్య హస్తాలు, గ్యారెంటీలకు టాటా.. లంకె బిందెల వేట, డిక్లరేషన్లు డీలా.. డైవర్షన్ల మేళా.., హామీ పత్రాలకు పాతర.. శ్వేత పత్రాల జాతర, నిరుద్యోగుల మీద నిర్బంధలు, జర్నలిస్టుల మీద దౌర్జన్యాలు, విమర్శస్తే కేసులు..ప్రశ్నిస్తే దాడులు, నేతన్నల ఆత్మహత్యలు.. ఆటో అన్నల బలవన్మరణాలు, ఓట్లకు ముందు అభయ హస్తం.. ఓట్లు పడ్డాక శూన్య హస్తం, మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం.. బ్జడెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం, మూడు తిట్లు.. ఆరు అబద్దాలతో పొద్దున లేస్తే బట్ట కాల్చి మీద వేసే పనులు ఇందులో కనబడుతున్నాయని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల విషయంలో విమర్శ కోసం విమర్శ చేయొద్దు.. మీ ప్రభుత్వంలో కూడా కొన్ని డిపార్ట్‌మెంట్‌ల ఉద్యోగులకు ఇప్పటికీ జీతాలు అందలేదని గుర్తు చేస్తూ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చురకలంటించారు. 2014లో రాష్ట్రం ఏర్పడిన సమయంలో మిగులు బడ్జెట్‌తో అప్పజెప్పితే అప్పులపాలు, అప్పులకుప్ప చేశారని కాంగ్రెస్ నేతలు అనడం సరికాదు. 2014లో రెవెన్యూ సర్ ప్లస్ రూ. 369 కోట్లు. 2022-23లో రెవెన్యూ సర్‌ప్లస్ రూ. 5,944 కోట్లతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పజెప్పాం. ఇది వాస్తవం కాదా..? మీరు ఇటీవల ప్రవేశపెట్టిన 2024 బ్జడెట్‌లో రెవెన్యూ సర్‌ప్లస్ 297 కోట్లు. తమకు రూ. 369 కోట్లతో అప్పజెప్పితే రూ. 5944 కోట్లతో అప్పజెప్పాం. ఇది తప్పా..? అప్పుల పాలైంది అని ఎలా అంటారు. జీతాలు ఇచ్చేందుకు అప్పులు తెస్తున్నామని ఆర్థిక మంత్రి అనడం సరికాదు అని కేటీఆర్ పేర్కొన్నారు. కరోనా మహమ్మారిని విశ్వమానవాళి ఎదుర్కోంది. 2019 చివరలో కరోనా వచ్చింది. 2020 మార్చిలో హైదరాబాద్‌కు వచ్చింది. అప్పట్నుంచి రెండేండ్ల పాటు ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైంది. అందుకే అప్పటిదాకా జీతాలు చక్కగా ఇచ్చాం. ఆ తర్వాత కొంత ఆలస్యం జరిగింది. కరోనా వల్ల ఆర్థిక సంక్షోభం జరిగింది. కరోనా వల్ల ఆర్థిక నష్టం జరిగినప్పటికీ కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, ఎస్సీ, ఎస్టీ డెవలప్‌మెంట్‌కు ఇచ్చే డబ్బులు ఆపొద్దని చెప్పి వాటికి ఇచ్చాం. ఉద్యోగులకు కొందరికి జీతాలు ఆలస్యంగా ఇచ్చి ఉండొచ్చు. నిన్న సిర్పూర్ కాగజ్‌నగర్ ఎమ్మెల్యే హరీశ్‌రాబు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ మెడికల్ ఆఫీసర్లకు 10 నెలలుగా జీతాల్లేవు అని చెప్పారు. విమర్శ కోసం విమర్శ చేయొద్దు. ఆలోచించండి అని కేటీఆర్ భట్టి విక్రమార్కకు సూచించారు. ప్పులు రెవెన్యూ రిసిట్స్‌కు లోబడి ఉన్నాయి. రెవెన్యూ సర్‌ప్లస్‌లో ఉన్నామంటే జీతాల కోసం అప్పులు చేసే పరిస్థితి లేదు. ఎస్‌వోటీఆర్‌లో అంటే సొంత వనరుల్లో తెలంగాణ టాప్‌లో ఉంది. దయచేసి తప్పు ప్రచారం మానుకోండి. 6 లక్షల 71 వేల కోట్ల అప్పు ఉందని దుష్ప్రచారం చేయడం సరికాదు. అప్పుల విషయంలో హరీశ్‌రావు వివరంగా మాట్లాడారు. గ్యారెంటీలు మాత్రమే ఇచ్చి వాటికి కట్టే అవసరం లేని వాటిని కూడా కలిపి బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికలు అయిపోయాక కూడా ప్రతిపక్షంలో ఉండాల్సిన మోడ్‌లో ఉండకూడదు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నికర అప్పు కేవలం 3 లక్షల 85 వేల 340 కోట్లు మాత్రమే. సభను, ప్రజలను తప్పుదోవ పడట్టించే ప్రయత్నం చేయకండి అని కేటీఆర్ సూచించారు.

# రాజకీయ చర్చలతో దద్దరిల్లిన అసెంబ్లీ

(మొదటి తరువాయి)

ఘాటు విమర్శలు చేశారు. కాంగ్రెస్‌లోకి వచ్చిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని భారాస నేతలు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఆ ఫిర్యాదు పత్రాన్ని కాంగ్రెస్‌లో గెలిచి భారాసలోకి వచ్చిన సబితా ఇంద్రారెడ్డితో ఇప్పించారని ఎద్దేవా చేశారు. భారాస వాళ్లు రాజీనామా చేయించి ఎమ్మెల్యేలను చేర్చుకున్నారా అని ప్రశ్నించారు. ఈక్రమంలో సబితా ఇంద్రారెడ్డి స్పందించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు తనను టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డిని.. ఓ అక్కగా కాంగ్రెస్‌లోకి సంతోషంగా ఆహ్వానించినట్లు గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డికి నాపై ఎందుకు కక్ష?. ఆరోజు పార్టీలోకి వచ్చినప్పుడు కాంగ్రెస్ ఆశాకిరణం అవుతావని చెప్పాను. సీఎం అవుతావని కూడా చెప్పాను. మనస్ఫూర్తిగా ఆశీర్వదించాను అని తెలిపారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సబితక్క నన్ను పార్టీలోకి ఆహ్వానించిన మాట వాస్తవం. వ్యక్తిగతంగా జరిగిన సంభాషణ సభలో చెప్పారు. సబిత సభలో ప్రస్తావించారు కాబట్టే.. అప్పుడు జరిగిన పరిణామాలు సభలో చెప్పాలి. 2019లో మల్కాజిగిరిలో పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే అండగా ఉంటానని సబితక్క మాట ఇచ్చారు. కాంగ్రెస్ నన్ను అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే ఆమె భారాసలో చేరారు. అధికారం కోసం కాంగ్రెస్‌ను వదిలి భారాసలో చేరి మంత్రి పదవి తీసుకున్నారు. తమ్ముడిగా నన్ను మోసం చేశారు కాబట్టే ఆమెను నమ్మవద్దని కేటీఆర్‌కు చెప్పా. మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే గెలిపించే బాధ్యత నాదే అని సబితా ఇంద్రారెడ్డి చెప్పారు. నేను చెప్పింది నిజమో.. కాదో.. సబితక్క

# హైదరాబాద్‌కు భారీ వర్ష ముప్పు

(మొదటి తరువాయి)

స్థాయిలో వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. భారీ వర్షాల కారణంగా అసిఫాబాద్‌లో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటివరకు హైదరాబాద్‌లో 282.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అంటే సాధారణం (280.7 మిల్లీమీటర్ల) కంటే స్వల్పంగా ఎక్కువ వర్షపాతం నమోదైందన్నమాట. తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ఎ÷-లానింగ్ సొసైటీ డేటా ప్రకారం జూన్ మొదటి రెండు వారాల్లో భారీ వర్షాలు కురిశాయి. జూన్ చివరి వారంలో అధిక వర్షపాతం నమోదైంది. జులైలో సాధారణం నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. జులై చివరివారంలో లోటు వర్షపాతం నమోదైంది. ఇక తెలంగాణలో రానున్న 2 రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. గడిచిన వారం పదిరోజులుగా రాష్ట్రంలో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి.రాష్ట్రవ్యాప్తంగా జలాశయాలన్ని నిండు కుండలను తలపిస్తున్నాయి. ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులు నిండుతుండటంతో అధికారులు నీటిని దిగువకు వదులుతున్నారు. నిర్మల్, పెద్దపల్లి, కామారెడ్డి, కరీంనగర్, మంచిర్యాల, హన్మకొండ, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, వరంగల్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, సూర్యాపేట, యాదాద్రి భువనగరి, మహబూబ్‌నగర్, నారాయణపేట, వికారాబాద్, నల్గొండ, నాగర్ కర్నూల్ జిల్లాలకు మోస్తరు వర్షసూచనను ప్రకటించారు.

# గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

(మొదటి తరువాయి)

మంత్రులు గ్రూప్ ఫోటో దిగారు. ఆ తదుపరి హై టీలో విఐపిలు పాల్గొన్నారు. 1957 ఆగస్టు 15న జన్మించిన జిష్ణుదేవ్ వర్మ.. త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా 2018 నుంచి 2023 వరకు పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఆయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో భాజపాలో చేరారు. తెలంగాణ భాజపా నేత ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులుకాగా, ఆ రాష్ట్రానికి చెందిన నాయకుడు తెలంగాణ గవర్నర్‌గా రావడం విశేషం.

# తెలంగాణలో రైతురుణ మాఫీ

(మొదటి తరువాయి)

గాంధీ హర్షం వ్యక్తం చేశారు . ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తెలంగాణలో మరో ఎన్నికల హామీని నెరవేర్చామని పోస్ట్ చేశారు. 'తెలంగాణలో రైతులకు మళ్లీ శుభాకాంక్షలు. మన ఎన్నికల హామీ ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రుణమాఫీ రెండవ విడతను విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. రాష్ట్రంలోని 6.4 లక్షల రైతు కుటుంబాలకు రూ. 1.5 లక్షల వరకు రుణాన్ని మాఫీ చేసి వారిని ఆదుకుంది. ఒక వైపు బీజేపీ దేశవ్యాప్తంగా రైతులను అప్పుల ఊబిలో కూరుకునేలా చేయడమే కాకుండా ఎంఎస్‌పీకి చట్టబద్ధత కూడా కల్పించడం లేదు. అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రతి సందర్భంలోనూ రైతు కుటుంబాలకు సహాయం అందించడానికి కృషి చేస్తుంది. ఎఔఆఎం కూటమి భారత దేశ రైతులకు ఓ÷ూఖ పైన చట్టపరమైన హామీ ఇచ్చి, రుణ విముక్తులను చేస్తుందని ఎక్స్‌లో రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నికల హామీలో భాగంగా రైతు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ నాయకత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ హామీకి కట్టుబడి.. ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పక్రియను ప్రారంభించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా రూ. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను విడతల వారీగా మాఫీ చేస్తామని అన్నారు. అన్నట్లుగానే తొలి విడత రుణమాఫీ పక్రియను జులై 18న ప్రారంభించింది రాష్ట్ర ప్రభుత్వం. తొలి విడతలో రూ. 1 లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేశారు. అర్హులైన 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,098 కోట్లు జమ చేశారు. రెండో విడతలో భాగంగా 6,40,223 మంది రైతులకు రూ. 6190.01 కోట్లు విడుదల చేశారు. మొత్తం రెండు విడతల్లో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 17.75 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 12,224 కోట్లు జమ చేసి రైతు రుణాలు మాఫీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఆగష్టు 15వ తేదీ నాటికి రూ. 2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

# యూపిపిఎస్సీ చైర్‌పర్సన్‌గా ప్రీతి సూదాన్

(మొదటి తరువాయి)

ఆగస్ట్ 1వ తేదీన గురువారం ఆమె యూపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే ఇప్పటి వరకు యూపీఎస్సీ చైర్మన్‌గా ఉన్న మనోజ్ సోని.. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో కొత్త యూపీఎస్సీ చైర్మన్ నియామకం అనివార్యమైంది. ఇటీవల వరకు యూపీఎస్సీ చైర్మన్‌గా గుజరాత్‌కు చెందిన మనోజ్ సోని ఉన్నారు. 2029 ఏడాది చివర వరకు ఆయన ఆ పదవిలో కొనసాగవలసి ఉంది. కానీ వ్యక్తిగత కారణాలతో ఆయన ఆ పదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఆ కొద్ది రోజుల ముందే.. మహారాష్ట్రలోని పుణె ట్రైయినీ కలెక్టర్ పూజా ఖేద్కర్ వ్యవహార శైలి వివాదాస్పదంగా మారింది. దానితోపాటు ఆమె దివ్యాంగుల కోటాలో ఐఏఎస్ పదవికి ఎంపికయ్యారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. సరిగ్గా అలాంటి వేళ యూపీఎస్సీ చైర్మన్ పదవికి మనోజ్ సోని రాజీనామా చేశారు. దీంతో ఆయన రాజీనామా రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే పూజా ఖేద్కర్ అంశానికి మనోజ్ సోని రాజీనామాకు ఎటువంటి సంబంధం లేదని ఇప్పటికే కేంద్రం స్పష్టత ఇచ్చింది. అదీకాక మనోజ్ సోని.. ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితుడనే ఓ ప్రచారం సైతం సాగుతుంది. 1983, బ్యాచ్ ఐఏఎస్ అధికారి.. ప్రీతి సుదాన్. ఇక ప్రీతి సుదాన్ భర్త రణదీప్ సుదాన్ సైతం ఐఏఎస్ అధికారే. వీరిద్దరు ఆంధ్రప్రదేశ్ కేడర్ ఐఏఎస్‌లు. ఉమ్మడి ఏపీలోని వివిధ జిల్లాలకు వీరిద్దరు కలెక్టర్లుగా పని చేసిన విషయం విదితమే.

# సబితకు ఎలాంటి అగౌరవం జరగలేదు

(మొదటి తరువాయి)

సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద బుధవారం మాట్లాడుతూ.. సబిత రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆదరించి చేరదీసిందని అన్నారు. అలాంటి పార్టీని మోసం చేసి మంత్రి పదవి కోసం బీఆర్ఎస్‌లో చేరారని విమర్శించారు. 'సబితా ఇంద్రారెడ్డి ఏ దిక్కూ లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆదరించింది. ఆమెతో కాంగ్రెస్ పార్టీకి సంబంధమే లేదు. భర్త చనిపోతే సబితకి పిలిచి టికెట్ ఇచ్చి, మంత్రిని చేశారు. దళిత నాయకుడు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీఎల్పీ నాయకుడు అయితే తట్టుకోలేకే సబిత పార్టీ మారారు. మహిళలను సీఎం రేవంత్ అవమానించారని సబిత అంటున్నారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించింది. మహిళలను ముఖ్యమంత్రులు, మంత్రులుగా చేసిందే కాంగ్రెస్ పార్టీ. పార్టీ వల్ల ఎదిగి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్న సబిత తీరును చూస్తుంటే చప్పట్లు కొడుతూ రన్నింగ్ కామెంటరీ చేసినట్లు ఉంది. రేవంత్ రైతు కుటుంబం నుంచి కష్టపడి ఈ స్థాయికి వచ్చారు. ఆయన చరిత్ర నుంచి అనుభవాలు నేర్చుకుంటూ ఎదిగారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి తెలివి ఉంటే ఈ విషయాలు అర్థమయ్యేవి. ఆయన అసెంబ్లీలో పసలేని ఆరోపణలు చేస్తున్నారు.

# టీజేయూ ఆధ్వర్యంలో నారి శక్తి అవార్డు గ్రహీత జర్నలిస్ట్ చంద్రకళ రెడ్డికి ఘన సన్మానం






**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హోటల్లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో నారీ శక్తి అవార్డు గ్రహీత ,కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్,టీజేయూ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆత్మీయ సన్మాన సభ అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ కంది చంద్రకళ రెడ్డికి నారీ శక్తి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ గా , టీజేయూ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా వారు చేస్తున్న సేవలు అమోఘం అని కొనియాడారు . వారికి టీజేయూ యాదాద్రి జిల్లా తరుపున శుభాకాంక్షలు తెలిపారు . నారీ శక్తి అవార్డుకి ఎంపిక కావడం అంత మాములు విషయం కాదు అని నాంచారి పేట గ్రామ ప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు . అక్కా అని పిలిస్తే నేను వున్నా అని భరోసా ఇస్తూ ఎంతో మందికి కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా నిత్యావసర వస్తువులు , బియ్యం , నగదును వారికి తోచినంత సాయం అందిస్తూ ప్రజల హృదయాలను చూరగొంటున్న కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి దంపతులు ఆయూ ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని అన్నారు . నారీ శక్తి అవార్డు గ్రహీత కంది చంద్రకళ రెడ్డి మాట్లాడుతూ టీజేయూ ఆధ్వర్యంలో నాకు ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేసి సన్మానించిన టీజేయూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబాకి మరియు జిల్లా కమిటి సభ్యులకు , వివిధ మండలాల నుంచి విచ్చేసిన టీజేయూ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్,మహమ్మద్ యూసుఫ్,మొహమ్మద్ రహమాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవిరెడ్డి సత్తి రెడ్డి, మహేష్, పట్టణ కార్యదర్శి శ్రీనివాస్ లు, ఆలేరు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గుండాల మండల అధ్యక్షులు నరేష్, తుర్కపల్లి మండల అధ్యక్షులు బురాన్, ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు, మోటకొండూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, రాజాపేట అధ్యక్షులు శ్రీనివాస్,అడ్డగూడూర్ మండల అధ్యక్షులు సుధాకర్, గుండాల మండలం కార్యదర్శి హరికృష్ణ, కార్యవర్గ సభ్యులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**రెహమాన్ కి జన్మదిన శుభాకాంక్షలు:**

అనంతరం ఎస్6 రిపోర్టర్ ఎండీ రెహమాన్ జన్మదినోత్సవం సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మరియు జిల్లా కమిటీ సభ్యులు.

## ఆగష్టు 6న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**తరంగాలు న్యూస్ తొర్రూర్** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రం లో ఎం ఎస్ ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మారపు శ్రీకాంత్ అదేశాలనుసారం ఎస్సి వర్గీకరణ కోసం వంగపల్లి అన్న చలో ఢిల్లీ ఆగస్ట్ 6 వ తేదీన దీక్షా పిలుపు నేపథ్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. అంబేద్కర్ సెంటర్ నందు తొర్రూరు డివిజన్ ఎం ఎస్ ఎఫ్ కన్వీనర్ మంగళపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలనుండి తెలుగు నేల మీద పోరాటం జరుగుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మూడుసార్లు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఒకసారి ఏకగ్రీవ తీర్మానం సాధించుకున్నాము. భారతీయ జనతా పార్టీ మొన్నటికి మొన్న అసెంబ్లీ ఎన్నికల ముందు మోడీ మాదిగల సభకు వచ్చి వర్గీకరణ కోసం నేను కట్టుబడి అని చెప్పి ఓట్లు అయిపోగానే పార్లమెంట్లో వర్గీకరణ బిల్లు పెట్టకుండా కమిటీ వేసి చేతులు దులుపుకున్నారు.ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో దళిత ప్రజా సంఘాల నాయకులు మంగళపల్లి సుధాకర్, ప్రతాప్,వెంకన్న,యాకయ్య,మధు,దయాకర్,బ్రహ్మయ్య, శ్రీకాంత్, నాగరాజు, సతీష్,త్యాగరాజ్, భరత్, విద్యాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్లో నాణ్యతలేని అల్పాహారం

### -సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:** మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ నందు గల, ఎంజెపిటి, బీసీ వెల్ఫేర్ రెసిడెంట్ గర్ల్స్ స్కూల్ ను ఎంఈఓ తో, కలసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ లోని ఉదయం అల్పాహారం చూసి నాణ్యత లేకుండా ఎలాంటి పోషకాలు లేని ఇలాంటి అల్పాహారం విద్యార్థులకు పెడుతున్నారా... అంటూ హాస్టల్ సిబ్బంది తో పాటు ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతిరోజూ ఉదయం పెట్టే అల్పాహారం లిస్ట్ మరియు బుధవారం అల్పాహారంలో ఉపయోగించిన వస్తువుల లిస్ట్ వెంటనే నాకు వివరణ ఇవ్వాలని సూచించారు. అనంతరం హాస్టల్ పరిసరాలు తిరిగి విద్యార్థులతో మాట్లాడారు.మీరు మంచి విద్యను నేర్చుకొని మీ తల్లి తండ్రులు గర్వపడే విధంగా అభివృద్ధి చెందాలని అన్నారు. నేను రాజకీయాలు చేయడానికి వచ్చిన రాజకీయ నాయకుణ్ణి కాదు.. నేను అప్పుడైనా, ఇప్పుడైన, ఎప్పుడైనా ఒక సామాజిక కార్యకర్తని మాత్రమే.. విద్యార్థులు ఎలాంటి సమస్యలు ఉన్నా నాకు నేరుగా ఫోన్ చేసి చెప్పవచ్చు అని అన్నారు. అలాగే ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు అంటారు అదే విధంగా మీరు అంతా చదువుకొని ఎన్నో కుటుంబాల్లో వెలుగు నింపేలా ఆదర్శ వంతంగా మారాలని అన్నారు.

## చలో ఢిల్లీ ఆగస్టు 6న కరపత్రం ఆవిష్కరణ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆదేశాల మేరకు ఆత్మకూరు(ఎం) మండలంలో మందుల పరశురాములు మాదిగ మండల ప్రధాన కార్యదర్శిఎమ్మార్పీఎస్ నల్ల మహేష్ మాదిగ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఏబిసిడి వర్గీకరణ సాధనకై చలో ఢిల్లీ ఆగస్టు 6న కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఆవిష్కరణకు జిల్లా నాయకులు రాంపాక రాములు మాదిగ మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా సుదీర్ఘమైన పోరాటం చేయుచున్నారు. పాలక ప్రభుత్వాలు పట్టించుకోకుండా మాదిగలను కేవలం ఓటు బ్యాంకు గాను వాడుకుంటూ వర్గీకరణ అంశాన్ని గాని పక్కన పెడుతున్నారు. అదే సందర్భంలో గత పది సంవత్సరాల క్రితం మేము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని బిజెపి పార్టీ చెప్పినా 11 సంవత్సరాలు గడిచిన వర్గీకరణపై కమిటీల పేరుతో కాలయాపన చేస్తుంది. ఇప్పటికైనా ఈ పార్లమెంటు సమావేశాలలో వర్గీకరణకు చట్టబద్ధంగా కల్పిస్తే స్వాగతిస్తాం లేనియెడల బిజెపి ప్రభుత్వంపై ఎక్కడికక్కడ తిరుగుబాటు చేస్తామని ఈ కార్యక్రమంలో భూషి సాయిబాబు, మబ్బు స్వామి , జోగు ఆదినారాయణ, చుంచు అనిల్, వేముల ప్రవీణ్ మందుల,వీరయ్య మాదిగ, కుమ్మరి కుంట్ల దిలీప్ మాదిగ, కుమ్మరి కుంట్ల,ఉదయ్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## పనకబండ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం

### -పాల్గొన్న ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని పనుకబండ గ్రామంలో మోత్కూర్ ఆర్.ఐ దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఏర్పాటు చేసిన (సివిల్ రైడ్ డే) పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో దళితుల పలు సమస్యలు తెలుసుకొని వారి సమస్య పరిష్కరించడం కోసం ప్రభుత్వనికి సంబంధిత అధికారుల దృష్టికి చేరవేసి వారి వారి సమస్యల పరిస్కారం కోసం పనిచేస్తానని అంటూ అదేవిధంగా ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసులపై మూడు నెలలకో ఒక్కసారి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే రివ్యూ పూర్తిగా జరపడం లేదని తద్వారా జిల్లాలో ఎస్సి, ఎస్టిలు తీవ్ర ఇబ్బదులు పడుతున్నారని పలు మండలాల్లో ప్రభుత్వ అధికారులు దళితులపై ఉద్దేశం పూర్వకంగా వివక్ష చూపుతు మాట్లాడుతున్నారని, సివిల్ రైడ్స్ డే కార్యక్రమాలకు హాజరు కావడం లేదని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్సి బాలికల హాస్టల్ వార్డెన్, గ్రామస్తులు నాగార్జున, భూపాల్, లోతుకుంట అనిల్, లోతుకుంట లచ్చయ్య, వడ్డేపల్లి యాదగిరి, గంధమల్ల కిష్టయ్య, వడ్డేపల్లి స్వామి, వడ్డేపల్లి పరశురాములు, లోతుకుంట ఎల్లయ్య, లోతుకుంట దేగయ్య, లోతుకుంట మల్లయ్య, అంగన్వాడి టీచర్ పి. రేణుక, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 50 కిలో బియ్యం అందచేత

### -శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి హామాలీ సంఘం ఆధ్వర్యంలో



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి హమాలి సంఘం ఏఐటియుసి అనుబంధ సంఘంకు చెందిన హమాలి కార్మికుడు పసుల నరసింహ తల్లి పసుల పిచ్చమ్మ మరణించి పదో రోజు సందర్భంగా హమాలి సంఘం నాయకులు బుధవారం రోజు ఆత్మకూరు(ఎం) లో ఆర్థిక సాయంగా 50 కిలోల బియ్యం శ్రీ లక్ష్మీ నరసింహ హమాలి సంఘం ఎఐటియుసి అధ్యక్షులు గుర్రాల నరసింహ బొడిగె నరేందర్ భక్తుల సురేష్ దొంతర దుర్గయ్య ఆర్థిక సాయం గా అందజేయడం జరిగింది. కుటుంబ సభ్యులు పసుల రాములు లక్ష్మయ్య స్వామి అందుకోవడం జరిగింది.

## కోటయ్య భౌతిక దేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

### -నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చెన్ను వెంకటరమణకు పరామర్శ



**తరంగాలు: పాలేరు ఆర్సి** కూసుమంచి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ జనరల్ సెక్రటరీ చెన్ను వెంకటరమణ తాతగారు చెన్ను కోటయ్య(89) రాత్రి మృతిచెందగా విషయం తెలుసుకున్న కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ బీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు, సీనియర్ నాయకులు మహ్మద్ హాఫీజుద్దిన్, జొన్నలగడ్డ రవికుమార్, పెంద్ర అంజయ్య, మాజీ సర్పంచ్ చెన్న మోహన్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మాజీ ఎంపీటీసీ బారీ శ్రీను, నాయకులు బారీ వీరభద్రం, గుండా భూపాల్ రెడ్డి, బెల్లంకొండ కిరణ్, బండారుపల్లి శ్రీను, తంగేళ్ళ చంద్రయ్య, గుండా బుచ్చిరెడ్డి, అర్వపల్లి జనార్ధన్, దోతి వెంకన్న, వడ్తియా సైదులు నాయక్, శీలం లచ్చయ్య, ప్రశాంత్, షేక్ వాహబ్ తదితరులు పాల్గొని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చెన్ను వెంకటరమణ, వారి సోదరులను ఓదార్చారు. తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ గారు, గిడ్డంగులు శాఖ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావుగారు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గారు, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి గారు చెన్ను వెంకటరమణ కు ఫోన్ చేసి మాట్లాడారు. ఫోన్లో సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. కోటయ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీనిచ్చారు..

## టీజేఏసీ( టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ) వైస్ చైర్మన్గా తొంట సత్యనారాయణ ఎన్నిక






**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** టిఎస్జీవో (టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ) కేంద్ర కార్యాలయం హైదరాబాద్ లో 23 ఉపాధ్యాయ సంఘాలతో తేదీ: 30 - 07 - 2024 మంగళవారం రోజున నూతనంగా ఏర్పడిన టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ గా భువనగిరి మండలం వీరవెల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణని ఎన్నిక చేసినందున,ఎన్నికకు సహకరించిన టిజేఏసీ చైర్మన్ మునగాల మణిపాల్ రెడ్డి, సెక్రటరీ జనరల్ పర్వతి సత్యనారాయణ, డిప్యూటీ చైర్మన్ చింతకుంట జగదీష్, సోదరా భాగస్వామ్య సంఘాల రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ తొంట సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్సీఎస్టీ ఉపాధ్యాయులకు ప్రమోషన్లలలో రిజర్వేషన్ లకు అడ్డంకిగా ఉన్న జి ఓ నెం 2 లోని అడక్వసీ పదాన్ని తొలగించాలని, ఎస్సీఎస్టీ ఉపాధ్యాయులకు ఉన్నత విద్యకు అవకాశం కల్పించిన జిఓనెం 342 కు అడ్డంకిగా తీసుకుని వచ్చిన మెమో నెం.26559 రద్దు పరిచి ఎలాంటి షరతులు లేకుండా జి.ఓ.నెం.342 ను యథావిధిగా అమలు చేయాలని కోరారు. అంతేకాదు ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న డి.ఏ.ల మంజూరుతో పాటు, విద్యావాలంటీర్లను నియమించి బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్ తొంట సత్యనారాయణ కోరారు.

## రైతురుణమాఫీ పైన బ్యాంకు అధికారులతో మాట్లాడిన వ్యవసాయ అధికారిని సుజాత






**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని సహకార బ్యాంకు పిఎసిఎస్ ను మండల వ్యవసాయ అధికారిని ఎస్ సుజాత బుధవారం రోజు సందర్శించడం జరిగింది. బ్యాంకులో 2 వ విడత రైతు రుణమాఫీ విషయంపై రైతులతో మాట్లాడడం జరిగింది. అనంతరం రెన్యువల్స్ వేగంగా చేయవలసిందిగా బ్యాంకు సిబ్బందికి ఆదేశించడం జరిగింది. మరియు ఫెర్టిలైజర్ షాప్స్ ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించడం జరిగింది.రైతులకు ఫెర్టిలైజర్ మరియు ఫెర్టిసైడ్స్ ఖరీదు చేసిన వారికి కొనుగోలు రశీదులు ఇవ్వాలని అన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు.వీరి వెంటా ఏఈఓ మనీషా ఉన్నారు.

## బెడ్ రూమ్ లో విష సర్పం

### -ప్రతి కుటుంబ వాసులు జాగ్రత్తగా ఉండాలి




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా**
మధిర పట్టణంలో రామాలయం వీధిలోని ఒక ఇంట్లో ఇద్దరు చిన్నపిల్లలతో కుటుంబం నివాసం ఉంటున్నారు.అప్పటివరకు ఇద్దరుపిల్లలు మంచంమీదనే ఆడుకొని బయటికివచ్చి తిరిగి లోపలికి వెళ్లేసరికి అత్యంత విష సర్పం చెట్టిరక పాము మంచం కోడు కు చుట్టుకుని ఉండడాన్ని గమనించిన ఇంటి యజమాని వెంటనే పిల్లలను అప్రమత్తం చేసి ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం కితెలియజేయగా పరిస్థితి గమనించిన స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని అత్యంత విషసర్పమైన చెట్టిరక పామును పట్టుకుని తిరిగి అడవిలోనికి వదిలేశారు. అప్పటివరకు మంచంమీదనే ఉన్నపిల్లలు ఆడుకుంటూ ఉండగా ఇంటియజమాని చూడడంతో ప్రమాదం తప్పిందని కుటుంబ సభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.వర్ష కాలం కావడంతోతరచూ పాములు ఇంటిలోనికి వస్తున్నాయని చిన్నపిల్లలతో కొంచెం జాగ్రత్త వహించిపాములు ఎక్కడ కనబడిన వెంటనే ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీంకి తెలియజేయాలని ఉచితంగా వాటిని బంధించివెంటనే అడవిలోనికి వదిలివేస్తామని స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణ తెలియజేశారు.పామును పట్టుకున్న విషయం చుట్టుపక్కల వ్యాపించడంతో పట్టణ ప్రజలు ఆర్కే ఫౌండేషన్ సేవలను కొనియాడారు.

# యాదగిరిగుట్టకు ఎన్ని నిధులు కేటాయించారో సమాధానం చెప్పాలి ఎమ్మెల్యే బీర్ల


### -బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య పత్రికల వారితో మాట్లాడుతూయాదగిరిగుట్టకు ఎన్ని నిధులు కేటాయించారో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమాధానం చెప్పాలి.కనీసం ఎక్క పైసా కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ విఫలమైంది.కేసీఆర్ ప్రభుత్వం రూ. 20 కోట్లు నిధులు కేటాయించి అభివృద్ధి చెస్తే కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించక పొగా.. ఏమీ అభివృద్ధి జరుగలేదని అసెంబ్లీలో మాట్లాడటం సరైంది కాదు.త్వరలో అఖిల పక్షం నాయకులతో పట్టణంలో ధర్నా చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చి ఏమీ అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కొండ కింద 140 దేవస్థాన సత్రాలు కొల్పోయాయని అసెంబ్లీలో మాట్లాడాలని వెంటనే సత్రాలను వెలికితీయాలని కోరారు. ఒక్కప్పుడు దేవస్థాన ఉద్యోగులను బదిలీ చేయాలని చెప్పిన ఎమ్మెల్యే బీర్ల ఇప్పుడు మాట మార్చి వారిని గుట్టపైన కొనసాగించాలని కోరడంపై అంతర్యమేంటో చెప్పాలన్నారు. ఉద్యోగుల బదిలీ ఆపేందుకు ఎమ్మెల్యే రూ. 2 కోట్లు దండుకున్నారని నియోజక వర్గ ప్రజలు కోడై కూస్తున్నారని గుర్తు చేశారు.మాజీ సీఎం కేసిఆర్ రూ. కోట్లు వెచ్చించి గుట్టను ప్రపంచమే గర్వపడే విధంగా అభివృద్ధి చేయడంతో పాటు కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ నిర్మించారని, ఇప్పుడు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య షో చేస్తున్నాడని అన్నారు. 100 ఏళ్ళ నుంచే యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో గిరి ప్రదక్షిణలో వివిధ ప్రాంతాల నుంచి పాల్గొంటున్నారని తెలిపారు. కొత్తగా గిరి ప్రదక్షిణను ప్రారంభించామని బీర్ల ఐలయ్య గొప్పలు చెప్పుకోవడం కరెక్ట్ కాదన్నారు. గంధమల్ల నిర్మిస్తాం. తపాసుపల్లి ద్వారా ఆలేరు నియోజకవర్గానికి గోదావరి జలాలను అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే ఇప్పుడు ప్రజలకు ఏమీ సమాధానం చెప్పుతారో స్పష్ఠం చేయాలని అన్నారు. 8 నెలల్లోనే బీర్ల ఐలయ్య లంచగొండి ఎమ్మెల్యేగా పేరు సంపాదించుకున్నారు అని విమర్శించారు. ఇంత తక్కువ కాలంలో అవినీతి ఆరోపణలు ఎర్కొంటున్న ఏకైన ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య చరిత్రలో నిలిచిపోతారని స్పష్టం చేశారు. స్వామీ వారితో రాజకీయాలు చేస్తున్న బీర్ల ఐలయ్య పతనం ఖాయమని అన్నారు. స్వామీ వారి సొమ్మును తిన్న ఏ ఒక్కరూ రాజకీయ మనుగడ సాగించిన దాఖలాలు లేవన్నారు.

## రైతు సహోదరులకు ఆహ్వానం

### -వైరా రిజర్వాయరు ప్రాజెక్ట్ క్రింద రైతుల సమావేశం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం వైరా :** గురువారం ఉదయం 10:30 గంటలకు వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సూచన మేరకు వైరా రిజర్వాయర్ ప్రాజెక్టు ఆయకట్టు రైతులు వరి సాగు చేసుకొనుటకు రైతుల సమావేశం ఏర్పాటు చేయనైనది.కావున ఈ సమావేశానికి రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,అఖిల పక్ష రాజకీయ పార్టీ నాయకులు, సహకార సంఘల అధ్యక్షులు, రైతు సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు, అభిమానులు,అందరూ అవహానితులనీ,పెద్ద సంఖ్యలో హాజరు కాగలరని కోరుకుంటు, వైరా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు కూడా ఆహ్వానం పలుకుతూ ఉన్నారు.

## 100 అడుగుల జాతీయ జెండా నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే





**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్లో నిర్మిస్తున్న 100 అడుగుల జాతీయ జండా స్థూపం పనులను పరిశీలించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఆగస్టు 15వ తేదీ 78వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గం ఐక్యతకు ప్రతీకగా 100 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుంది .. అలాగే పాత జిమ్ ఏరియా నీ పూర్తిగా తొలగించి కొత్తగా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా ఉద్యోగ విరమణ మహోత్సవం






**తరంగాలు మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడలో లైన్ ఇన్స్పెక్టర్ కాతోజు కృష్ణయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్య దర్శి మారం శ్రీనివాస్ మాట్లాడుతూ విధి నిర్వహణలో మెరుగైన సేవలందించే అధికారులకు ప్రజలలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు. విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని పేర్కొన్నారు. తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేశా రని, సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించారన్నారు. 38 సంవత్సరాలు అనేక ప్రాంతాల్లో ప్రజలతో మమేకమై పనిచేసి అందరి ప్రత్యేక ఆదరాభిమానాలు చూరగొన్నాడని అన్నారు.బీసీ ఉద్యోగుల పక్షాన జరిగిన అనేక కార్యక్రమాల్లో కృష్ణయా పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు.అనంతరం కృష్ణయ్య పద్మ దంపతులను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా. సిబ్బంది శాలువా పూల మాలల తో శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో నల్గొండ జిల్లా అధ్యక్షులు గంజి వెంకన్న, జిల్లా కార్యదర్శి గిరి, సబ్ డివిజన్ ఎడిఈ కోడి రెక్క రవికుమార్ , నిఖిత, డివిజన్ అధ్యక్షులు బచ్చు రామచందర్, డివిజన్ కార్యదర్శి వెంకన్న. టౌన్ టూ ఏఈ వెంకటేశ్వర్లు, యూనియన్ సంఘాల నాయకులు తోట వెంకటేశ్వర్లు, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, హరికిషన్ , గంజి పాండు, శివ, సైదులు, ప్రభాకర్ రెడ్డి, సీతారాములు, పుల్లయ్య, కృష్ణారెడ్డి, శ్రీరాములు, రిజ్వాన్, అశోక్, మోతిలాల్, సబ్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు

# అవినీతి అధికారులను బదిలీ చేయవద్దనటం విడ్డూరం






**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గతంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా ఉన్న సమయంలో అవినీతి ఉద్యోగుల గురించి నిరంతరం మాట్లాడుతూ బదిలీలు చేపట్టాలని నిరసనలు చేసి ఇపుడు అధికారంలోకి రాగానే అవినీతి అధికారులను బదిలీ చేయవద్దని ఏకంగా అసెంబ్లీలోనే మాట్లాడడం విడ్డూరమని బిజెపి యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఆలయ ఉద్యోగుల పిల్లల విద్యా సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకొని ఆరు నెలలు వాయిదా వేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. ఆలయ ఉద్యోగులు స్థానికంగా ఉండాల్సింది పోయి ఎక్కువ శాతం మంది హైదరాబాద్ నుండి రాకపోకలు సాగిస్తున్నారని అయినా విద్యా సంవత్సరం అని మాట్లాడడం సిగ్గుచేటన్నారు. గత కొన్ని రోజులుగా ఉద్యోగుల బదిలీ అంశం తెర మీదికి వచ్చినప్పటి నుండి జరిగిన అంశాలను బట్టి చూస్తే బదిలీలు ఆపడానికి భారీగా డబ్బు చేతులు మారినట్లు తెలుస్తుందని అన్నారు.బదిలీలను ఆపడం కేవలం డబ్బులు దండుకోవడానికా లేదంటే ఉద్యోగులతో కుమ్మక్కై కొండపైన అవినీతిని పెంచుకోవడానికా అని విమర్శించారు. నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు ఉండగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని చెప్పుకునే ఎమ్మెల్యే కేవలం 20 మంది ఉద్యోగుల కొరకు అసెంబ్లీలో మాట్లాడడం స్థానికులు, నిరుద్యోగుల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి ఏంటో అర్థం అవుతుందని అన్నారు. దానితో పాటు ఏ ఉద్యోగులకైతే అనుకూలంగా మాట్లాడుతున్నారో ఆ ఉద్యోగుల అవినీతి గురించి ఎన్నో సార్లు ఫిర్యాదు చేశామని అయినా ఏ అధికారి మీద చర్యలు తీసుకోలేదని తెలిపారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సమయంలో సుజాత ఎలక్ట్రికల్స్ పేరు మీద 60 లక్షల బిల్లు ఇచ్చారని, అందులో కనీసం సూపరింటెండెంట్ సంతకం లేదని అసిస్టెంట్ ఇంజనీర్ పెట్టాల్సింది పోయి ఇంచార్జితో సంతకం పెట్టించి బిల్లు తీసుకున్నారని విమర్శించారు. కొండపైన ఈఈగా విధులు నిర్వహిస్తున్న రామారావు చదువుకున్న దానికి చేసే ఉద్యోగానికి సంబంధం లేకుండా ఉందని మరియు జూనియర్ అసిస్టెంట్ గా నియామకం అయిన ఆయన గతంలోనిది గుర్తెరుగాలని అన్నారు.

---

## నారీ శక్తి అవార్డు గ్రహీత చంద్రకళ రెడ్డిని సన్మానించిన టీ జే యూ ఆత్మకూరు(ఎం)మండల నాయకులు



**తరంగాలు ,ఆత్మకూరు(ఎం)జూలై 31 :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హెూటల్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సన్మాన సభ కార్యక్రమానికి టీ జే యూ ఆత్మకూరు(ఎం)మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , మండల సలహాదారులు గుర్రాల నాగరాజు తదితరులు హాజరై నారీ శక్తి అవార్డు గ్రహీత , కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ , తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు మాట్లాడుతూ నారీ శక్తి అవార్డు గ్రహీత కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డికి ఆత్మకూరు(ఎం) మండల టీ జే యూ తరుపున శుభాకాంక్షలు తెలిపారు . జిల్లాలోని మహిళా లోకానికి కంది చంద్రకళ రెడ్డి ఒక ఆదర్శం అని అన్నారు . కంది చంద్రకళ రెడ్డి దంపతులు ఇలాగే వారి సేవలు పేద ప్రజలకు నిరంతరం అందించాలని కోరారు .

## టీ జే యూ జిల్లా కార్యదర్శి రహమాన్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు మండల టీ జే యూ నేతలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి రహమాన్ పుట్టిన రోజు వేడుకలు భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ వి హెూటల్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఆత్మకూరు(ఎం) మండల టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల గౌరవ సలహాదారులు గుర్రాల నాగరాజు తదితరులు శాలువతో టీ జే యూ జిల్లా కార్యదర్శి రహమాన్ శాలువతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు

# మోడల్ స్కూల్ హాస్టల్ లో సౌకర్యాల కొరత

**-100 నుండి 30 కి తగ్గిపోయిన హాస్టల్ విద్యార్థులు**
**-విద్యార్థుల ఇబ్బందులు పట్టించుకోని అధికారులు**
**-అధికారులకు ఫిర్యాదు చేశాం మోడల్ స్కూల్ హాస్టల్ ఇంఛార్జి శైలజ మేడం**




**తరంగాలు/తొర్రూర్**
మోడల్ స్కూల్ లకు సంబంధించిన బాలికల హాస్టల్ లో నిర్వహణ బాధ్యతను బాలిక విద్యాసంస్థల ప్రత్యేక అధికారులకు అప్పగించినప్పటికీ ఆ నిర్వాహకులు హాస్టల్ లో ఎలాంటి వసతులు లేకుండా ఉండటం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తురు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ లోనే నిర్వహణ చేపట్టి గత కొద్ది రోజులు గడిచిన హాస్టల్ లో 100కు పైగా ఉన్న విద్యార్థులకు 30 మంది విద్యార్థులు జాయిన్ అవ్వడం చర్చనీయాంశంగా మారింది. గత సంవత్సరం కాలం నుంచి అంతంత మాత్రంగానే నిర్వహణ జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇవేకాకుండా భోజనంలో కూడా పురుగులు రావడం, మరియు బూజు పట్టిన కూరగాయలు వండి పెడుతున్నారు అని అన్నారు. అదే విధంగా మిషన్ భగీరథ వాటర్ లో కూడా పురుగులు వస్తున్నాయని వాటర్ సదుపాయం బాగాలేదని అన్నారు. మరియు రూం లలో కరెంట్ సరిగ్గా లేదని బల్బు లు వెలగడం లేదని, ఫ్యాన్ లు తిరగడం లేదని స్టాఫ్ బిల్స్ కూడా రావడం లేదని చెప్పుకొచ్చారు. మరియు పడుకోవడానికి బెడ్స్ కూడా లేకపోవడం వలన పడుకోవాలంటేనే భయమేసే విధంగా ఉన్నాయని హాస్టల్ లోకి పాములు దూరుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్ సిబ్బంది చెప్పుకొచ్చారు. అదేవిధంగా హాస్టల్లో ఉండే విద్యార్థులకు ఆరోగ్యపరమైన సమస్యలపై జాగ్రత్త వహించే ఏఎన్ఎం కూడా గతంలో పనిచేస్తుండడంతో తాను జాబ్ చేయలేనని రిజైన్ లెటర్ రాసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. కానీ హాస్టల్లో ఇంతవరకు ఏఎన్ఎం ను పెట్టిన దాఖలాలు లేవు. అప్పటినుండి ఇప్పటివరకు హాస్టల్లో ఏఎన్ఎం లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. సంవత్సరం గడిచినా కూడా విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా హాస్టల్లో ఏఎన్ఎం ను, వంట మనుషులను మరియు మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

**అధికారులకు ఫిర్యాదు చేశాం**
మోడల్ స్కూల్ కి సంబంధించిన బాలికల హాస్టల్లో నిర్వహణ కస్తూర్బా విద్యాలయ అధికారులకు అప్పగించారు. గత ఏడు సంవత్సరాలుగా మోడల్ స్కూల్ నడుస్తున్న కూడా ఇలాంటి ఆవరోదాలు ఎదుర్కోలేదు. ప్రస్తుత హాస్టల్ లో వంట మనుషులు లేరు, ఒక వాచ్ మేన్ ఉండి 30 మంది పిల్లలకు వండి పెడుతుంది. ఈ విషయంపై పై అధికారులకు తెలియజేశాం. కానీ ఇప్పటివరకు వారి నుండి ఎలాంటి స్పందన వచ్చిన దాఖలాలు లేవు అని మోడల్ స్కూల్ ఇంచార్జ్ శైలజ మేడం తెలిపారు.

---

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

**– కేసముద్రం ఎస్.ఐ మురళీధర్**



**తరంగాలు /మహబూబాబాద్:**
సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని,అప్పుడే ఇటువంటి నేరాలను అరికట్టవచ్చునని కేసముద్రం ఎస్.ఐ మురళీధర్ అన్నారు.బుధవారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య పర్యవేక్షణలో కేసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ స్కూలు లో కేసముద్రం ఎస్.ఐ మురళీధర్ ఆధ్వర్యంలో పోలీస్ కళాజాత బృందం నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు,ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, షి టీమ్స్, గుడుంబా,గంజాయి నివారణ ,సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించివిద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ మురళీధర్ మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని,ఎవరైనా మోసపోయినట్టైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు .దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోందని తెలిపారు.సిసి కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలన్నారు. తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయన్నారు. వాహన దారులు మద్యం సేవించి దరివింగ్ చేయవద్దని,లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. మంత్రాలు అంటూ ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస్య వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు.లేదా డయల్ 100 కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సీఎం సిపిఆర్వో బోరెడ్డి అయోధ్య రెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందచేత



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో ఇటీవల మరణించిన బండారి శ్రీనివాస్ కుటుంబానికి సీఎం సిపిఆర్వో బోరెడ్డి అయోధ్యరెడ్డి ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండారి శ్రీను, బండారి యాదగిరి, మడిగే వెంకటస్వామి, ఆకుల సతీష్, బండారి నర్సింలు,కుటుంబ సభ్యులు పాలుగొన్నారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

**–పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**లతరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ కమిషనరేట్ లో గల పోలీస్ హెడ్ క్వార్టర్స్ పోలీస్ సిబ్బంది విశ్రాంతి తీసుకోవడానికి నిర్మించిన వసతి గదులను పోలీస్ అధికారులు, సిబ్బందితో కలసి పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. విధినిర్వహణలో భాగంగా జిల్లా హెడ్ క్వార్టర్స్ కు వచ్చే సమయంలో సిబ్బంది తమకు విశ్రాంతి గదులు లేక ఇబ్బంది పడుతున్నారని,తమ దృష్టి తీసుకవచ్చిన నేపథ్యంలో విశ్రాంతి గదులను నిర్మించడం జరిగిందని తెలిపారు.24/7 విధులు నిర్వహించే సిబ్బందికి విశ్రాంతి ఎంతో అవసరం అని దానికి అనుగుణంగా బెడ్స్ తో కూడిన విశ్రాంతి గదులు నిర్మించడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో పోలీస్ సిబ్బందికి అవసరమైనా మౌలిక సదుపాయాలు,సౌకర్యాల కల్పనకు మరిన్ని చర్యలు తిసుకోవడం జరుగుతుందన్నారు. విధినిర్వహణలో మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా ఇటీవల పోలీస్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్, హెూంగార్డు కార్యాలయం, క్లూస్ టీమ్ కార్యాలయం సందర్శించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) విజయబాబు, ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, అప్పలనాయుడు, సురేష్, నాగేశ్వరరావు, సాంబశివరావు, నాగులుమీరా తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సంబంధించిన సమస్యలు త్వరగా పరిష్కరించాలి





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రెవెన్యూ సంబంధ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అధికారులతో ధరణి, ప్రజావాణి,ధృవీకరణలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్థాయిలో రెవిన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, ప్రజల సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలంలోని డిటి, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ అన్ని క్యాటగిరిలకు చట్టాలపై అవగాహన కలిగేలా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రెవిన్యూ అధికారులకు సబ్జెక్ట్ పై పూర్తి నాలెడ్జ్ ఉండాలన్నారు. తహసీల్దార్ కార్యాలయం స్పందించలేదు అనే మాట రావద్దన్నారు. ధరణి దరఖాస్తులు సమర్పించెప్పుడు మాడ్యూల్ ప్రకారం సంబంధిత అన్ని డాక్యుమెంట్లు జతచేయాలన్నారు. డాక్యుమెంట్ల పరిశీలన పక్కాగా చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు సమర్పించిన నెలలోనే పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి మండల తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో ధరణి సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని, దరఖాస్తు పెట్టే ముందు దరఖాస్తుదారునికి పూర్తి అవగాహన కలిగేలా గైడ్ చేయాలని అన్నారు. ప్రతి సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టాలని, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ప్రజావాణిలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సోమవారం సాయంత్రం శాఖల వారిగా దరఖాస్తుల పరిష్కారం పై నివేదిక సమర్పించాలని అన్నారు. ప్రతి శుక్రవారం శాఖాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, స్వీకరించిన అర్జీలపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగొద్దని కలెక్టర్ అన్నారు. ఎస్టీ, ఎస్సి, మానవ హక్కుల, గ్రీన్ ట్రిబ్యునల్ తదితర కమీషన్లకు నివేదికలు సమయంలోగా సమర్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తహసీల్దార్లు జారీచేసే కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణల దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా జారీ అయ్యేలా చూడాలన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల పరిశీలన పెండింగులు లేకుండా వెంట వెంటనే పూర్తి చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఫెన్సింగ్, ప్రభుత్వ భూమి అని నామసూచికల ఏర్పాట్లు చేయాలన్నారు. చెరువుల భూముల విషయమై ఇర్రిగేషన్, రెవిన్యూ, గూగుల్ మ్యాపులు సరిచూసుకొని భూముల ఆక్రమణలు కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, ఆర్డీవోలు జి.గణేష్,ఎల్. రాజేందర్,ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ శ్రీనివాసులు, తహశీల్దార్లు,నాయబ్ తహశీల్దార్లు,ఆర్ఐ లు, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హైవే భూసేకరణ నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**-అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
నేషనల్ హైవే ప్రాజెక్టు పనులకు భూ సేకరణ నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్,నేషనల్ హైవే ధాంసలాపురం ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ కోసం భూసేకరణ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఎంట్రీ,ఎగ్జిట్ పాయింట్ లో భూమి కోల్పోతున్న వారికి సరైన నష్ట పరిహారం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. నేషనల్ హైవే, రోడ్లు భవనాల ఇంజనీరింగ్ అధికారులు పెగ్ మార్క్ చేసి,కావాల్సిన భూసేకరణ కు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, నేషనల్ హైవే అధికారులు తదితరులు ఉన్నారు.

## కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు,పోటీల నిర్వహణ పై కసరత్తు

**-తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం**

**-ఆగష్టు 20లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని తీర్మానం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు, పోటీల నిర్వహణ పై ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశము బుధవారం నిర్వహించారు. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు ఆగస్టు నెల20వ తేదీ లోపు నిర్వహించాలని తీర్మానించారు. అదేవిధంగా త్వరలోనే మండల,నియోజకవర్గ,జిల్లాస్థాయి కబడ్డీ పోటీల నిర్వహించాలని అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే నిర్వహణ ఏర్పాట్ల పై దృష్టి సారించాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రస్థాయి మహిళల కబడ్డీ పోటీలు కూడా ఖమ్మం వేదికగా నిర్వహించాలని తీర్మానించారు.అసోసియేషన్ బలోపేతం అవ్వడం ద్వారా కబడ్డీ క్రీడను మరింత వెలుగులోకి తీసుకుని రావొచ్చని సభ్యులు నిర్ణయించారు.ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కటికల కృష్ణ ఫర్ బాబు,సామినేని హరిప్రసాద్ , మోతారపు సుధాకర్ , పిచ్చయ్య ,మేకల మల్లిబాబు, నాగార్జున రెడ్డి,అయితం రాజు డాక్టర్ సుధాకర్,ప్రసాద్ రావు,వెల్లంకి స్వామి, మోదుగు మోహన్ రావు, సిహెచ్.సుధాకర్,వి. సత్యనారాయణ ,కె.లాలయ్య మల్లేష్ , చిలకా రాములు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలను వీడి బంగారు భవితకు బాటలు వేయండి

**-జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యు ఎస్ ఎఫ్ ఐ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి చేతుల మీదుగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా ముద్రించిన మత్తుపదార్థాలకు దూరంగా ఉండండి బంగారు భవితకు బాటలు వేయండి అని పోస్టర్లు జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ....దేశాన్ని రూపుదిద్దడంలో అభివృద్ధి చేయడంలో విద్యార్థుల పాత్ర చాలా కీలకమని విద్యార్థులు దేశ,రాష్ట్రాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు.విద్యార్థులు డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి వారి లక్ష్యాలను అధిగమించే విధంగా కష్టపడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు అలాగే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగి వారి కుటుంబానికి దేశానికి మంచి పేరు తీసుకొచ్చుకునే విధంగా క్రమశిక్షణకు మారుపేరుతో ఉండాలని అన్నారు విద్యార్థి సంఘాలుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలను విద్యార్థుల్లోకి మరింత చురుగ్గా తీసుకుపోవాలని అన్నారు.తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తగా వహిస్తూ వాళ్లను మంచి బాటలో నడిచే విధంగా సూచనలు చేయాలని అన్నారు.విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించాలని అన్నారు.విద్యార్థులు పాఠ్యపుస్తకలతో పాటు క్రమశిక్షణను నేర్చుకోవాలని మద్యం మత్తు పానీయాలు వ్యతిరేకించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ టౌన్ సెక్రెటరీ బాలగోని రాకేష్ జిల్లా నాయకులు రాజేష్ శివ రాకేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగష్టు 1వ తేదీ నుండి 7వరకు తల్లి పాల వారోత్సవాలు

**-ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే తాగించాలి**

**-జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి**



**తరంగాలు/మహబూబాబాద్:**
ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే త్రాగించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి అన్నారు.ప్రతీ ఏటా ఆగష్టు 1వ తేదీ నుండి 7వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ కాన్పు అయిన మొదటి కొద్ది రోజులు తల్లిపాలు చిక్కగా, పసుపు రంగులో ఉంటాయని,దీనిని ముర్రుపాలు లేదా కొలస్త్రం అంటారని ఇందులో ప్రోటీన్లు,రోగాలను ఎదుర్కొనే శక్తిని పెంచే గుణం ఎక్కువగా ఉంటుందని వీటికి తోడుగా విటమిన్ ఎ,బి లతో పాటు తగినంత ఐరన్ కూడా ఉంటుందని ముర్రుపాలు బిడ్డకు సంజీవని వంటివని ఇవి అమృతంతో సమానమని ఆమె తెలిపారు.ముర్రుపాలతో శిశువులు చక్కగా పెరుగుతారని అప్పుడే పుట్టిన బిడ్డ ప్రేగులకు జీర్ణశక్తిని బాగా ఉంచడంలో తోడ్పడతాయి. అంతేకాక, కామెర్లు, మరియు విరేచనాల వంటి ప్రమాదకరమైన రోగాల నుండి కాపాడతాయని 6 నెలలదాకా తల్లిపాలివ్వటం అత్యంత ప్రయోజనకరం అని అన్నారు. 1.తల్లిపాలు బిడ్డకు అత్యంత సహజమైన, సురక్షితమైన మరియు పుష్టికరమైన ఆహారం, సీసా పాలు త్రాగే పిల్లలకన్నా తల్లిపాలు త్రాగే పిల్లలు ఎక్కువ బలంగా తెలివిగా వుంటారు వారికి రోగాలను ఎదుర్కునే' శక్తి ఎక్కువగా వుంటుంది. 2. తల్లి పాలు తేలికగా అరుగుతాయి. ఇవి శుభ్రంగా మరియు ఎటువంటి క్రిములు లేకుండా వుంటాయి. 3. తల్లిపాలు పిల్లల శ్వాసకోశ వ్యాధులు, అలర్జీలు, ఆస్తమా మరియు చర్మవ్యాధుల నుండి రక్షిస్తాయి. 4. తల్లిపాలు త్రాగే బిడ్డ యొక్క దవడలు బాగా బలపడతాయి.
5. బిడ్డకు పాలు త్రాగించే తల్లికి మనసులో తృప్తితో పాటు, నెలసరిలో రక్తస్రావం కూడా తక్కువగా ఉంటుంది. పాలిచ్చినంత కాలం మర్చి గడ్డం రాకుండా గడ్డ నిరోధకంగా కూడా పని చేస్తుంది. 6. కేవలం తల్లిపాలే బిడ్డ యొక్క మానసిక మరియు శారీరక వికాసానికి అవసరమైన పోషణ ఇస్తాయి. పగలూ, రాత్రీ కలిపి బిడ్డకు కనీసం 8-10 సార్లు పాలివ్వాలి. వయస్సు 0 నుండి 6 నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే పై ఆహారం వద్దు7 నుండి 8 నెలలు తల్లిపాలు మరియు 3 సార్లు పై ఆహారం9 నుండి 11 నెలలు, తల్లిపాలు ం 4 సార్లుపై ఆహారం

**చేయవలసినవి**
బిడ్డ పుట్టిన గంటలోగా తల్లిపాలు త్రాగించాలిడం దీనివల్ల పాలు బాగా పడి బిడ్డకు సమృద్ధిగా పాలు లభిస్తాయి. కాన్పుకాగానే వచ్చే మొదటి చిక్కని, పసుపు రంగులో ఉండే ముగ్ధపాలు బిడ్డకు తప్పిన త్రాగించాలి. సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఈ ముర్రుపాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి.తల్లికి లేదా బిడ్డకూ ఒకవేళ ఒంట్లో బాగా లేకపోయిన' బిడ్డకు పాలివ్వడం మానవద్దు. బిడ్డను ఒకవేళ విరేచనాలు అవుతున్నా తప్పకుండా తల్లిపాలే ఇవ్వాలి.తల్లి ఎప్పుడూ తగినంత సంతులిత ఆహారం తీసుకుంటూ ఉండాలి.

**ఇలా చేయవద్దు**
పంచదార నీళ్ళు తేనె, ఆవుపాలు లేదా మేకపాలు, వన, గోమూత్రం బిడ్డకు పట్టవద్దు. 6 నెలలు పూర్తయ్యే వరకూ బిడ్డను తల్లి పాలు తప్ప మరి ఏ ఇతర పదార్థాలు ఇవ్వవద్దు. బిడ్డకు ఏ రుతువులోనైనా మంచినీరు పట్టనక్కర లేదు.సీసా పాలు కూడా ఇవ్వవద్దు బిడ్డకు పాలిచ్చే సరైన విదానం బిడ్డ తల మరియు శరీరం అడ్డంగా ఉండేలా పట్టుకోవాలి. బిడ్డ తల స్తనం వైపుకి, ముక్కు చనుమొన వైపుకి ఉండాలి.బిడ్డ శరీరం పూర్తిగా తల్లి ఒడిలో ఉంచినందువల్ల బిడ్డకు చక్కటి ఆసరా లభిస్తుంది. దీని వల్ల తల్లి మరియు బిడ్డకు చక్కని అమబంధం ఏర్పడుతుంది మరియు బిడ్డకు వెచ్చదనం లభిస్తుంది.బిడ్డ నోరు తెరవగానే చనుమోనను బిడ్డ నోటికి అంధించాలి. బిడ్డ యొక్క క్రింది పెదవి, చనుమొన పూర్తిగా బిడ్డ నోటిలోకి వెళ్ళాలి.బిడ్డకు రెండు స్తనాల నుంచి పాలు త్రాగించాలి. ఒక స్తనంలో పాలు బిడ్డ పూర్తిగా త్రాగటానికి దాదాపు 20 నిముషాలు పడుతుంది. బిడ్డకు పాలివ్వాలని తల్లికి స్వయంగానే స్తనాలు నిండినట్లు ఉండటం ద్వారా తెలుస్తుంది. అందువల్ల, పాలిచ్చిన ప్రతిసారి, తల్లికి మనసులో తృప్తిగా ఉంటుంది. ఇది మరింత పాల ఉత్పత్తికి దోహదపడుతుందని ఆమె తెలిపారు.

## ఫ్లడ్ కంట్రోల్ రూమ్ ను ఆకస్మిక తనిఖీ

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**
బుధవారం ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన గోదావరి వరదల కంట్రోల్ రూమ్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కంట్రోల్ రూమ్ లో నిర్వహిస్తున్న సేవలు గురించి అక్కడున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ ద్వారా వరద ప్రవాహం కి సంబంధించిన పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ కు వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదు పై తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలి

**-జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం**
**-ఖమ్మం జిల్లా అఖిలపక్షాల నేతలు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
తిరుమలాయపాలెం మండలంలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములు చెరువులు కుంటలను కాపాడాలని కోరుతూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ భూములు ఆక్రమణ గురవుతున్నాయని చెరువులు కుంటలు హద్దులు చెరిపి ఆక్రమణ గురి చేస్తున్నారని వాటిని కాపాడాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ మధుసూదన్ కోరడం జరిగింది. భూములు అదేచుగా ఆక్రమణ గురవుతున్న పట్టించుకోవటం లేదని ఆక్రమణ గురి చేసిన వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ అవసరాల కోసం ఆ భూములను వాడాలని ప్రభుత్వ భూములు అని బోర్డులు పెట్టిన వాటిని కూడా లెక్క చేయకుండా అనుభవిస్తున్నారని వారిపై చర్య తీసుకొని ప్రజల అవసరాల కోసం ఆ యొక్క భూమిని ఉపయోగించాలని తిరుమలాయపాలెం మండలంలో మంజూరు అవుతున్న గవర్నమెంట్ ఐటిఐ కాలేజీకి మండలి కోటలోనే ఆక్రమించిన భూమి గుర్తించి అందులో నిర్మించాలని వారు కోరారు యొక్క కార్యక్రమములు సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము పుల్లయ్య టిఆర్ఎస్ నాయకులు గంట కృష్ణ పూలుపొంగ వెంకటేశ్వర్లు సిపిఎం మండల నాయకులు కొలిచలం స్వామి ఎమ్మార్పీఎస్ నాయకులు చింతిరాల నాగభూషణం పాల్గొన్నారు. అట్టి భూమిని గవర్నమెంట్ ఐటిఐ కాలేజీకి ఉపయోగించాలని కోరారు.

# ముదిగొండ లో రైతు రుణమాఫీ సంబరాలు

**– రైతులు,కార్యకర్తలు,నాయకులు నిర్వహించిన భారీ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లు నందిని,గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి,అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముదిగొండ లో జరిగిన రైతు రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా ముదిగొండ మండలం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ముదిగొండ ప్రధాన కూడలి వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ముందుగా మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు నివాసం వద్ద భారీగా చేరుకున్న కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు నందిని విక్రమార్క కి ఘన స్వాగతం పలికారు అనంతరం బుల్లెట్ బాబు నివాసం వద్ద నుండి ముదిగొండ ప్రధాన కూడలి వద్దకు డప్పులు, నాట్యాలతో పాటల హోరుతో భారీ ర్యాలీ గా వెళ్లారు అనంతరం ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు, కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలకు పండుగ అని,ఇది రైతు రుణ మాఫీ కేవలం ట్రైలర్ మాత్రమే అని అభివృద్ధి,సంక్షేమం ఉరుకులు పెడుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యకులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మినేని రమేష్,వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఐనాల నరసింహా రావు,మట్టా రవీందర్ రెడ్డి, ఉసికేల రమేష్,బ్లాక్ అధ్యక్షుడు కందిమళ్ల వీరబాబు,మల్లెల అజయ్,మహ్మద్ అజ్గర్,పల్లిపాటి కృష్ణ,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దిబ్బల సౌజన్య, గూడిపూడి బుచ్చిరామయ్యా,వల్లూరి బద్రారెడ్డి,చెరుకుపల్లి రాంబాబు,చిమ్మసర్తి ఎల్లయ్య, బిక్షాల భిక్షం, భూక్యా ధర్మా,మాజీ ఎంపీపీ కొత్తపల్లి నాగలక్ష్మి,పద్మా, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వీఆర్ఏ ల క్రమబద్ధీకరణలో అవకతవకలకు పాల్పడ్డ ఆర్డీవో

**-ఇచ్చిన మాట ఒకటి... చేసిన పని ఒకటి**
**-తొర్రూర్ ఆర్డీవో నిర్వాహకం లబోదిబోమ్మంటున్న భాధితులు**



**తరంగాలు/తొర్రూర్**
కారుణ్య నియామకాల పేరుతో వారసత్వ బంధాలకు త్రిలోదకాలు ఇచ్చి వారిని మోసం చేశాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తే. ఈ అంశంపై మీడియా ప్రతినిధులు ఆర్డిఓ ని వివరణ కోరగా మీడియా ప్రతినిధుల పట్ల అనుచితంగా వ్యవహరించడం గమనర్హం.బాధితులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తురు గ్రామం మరియు పత్తేపురం గ్రామంలో తాతల తండ్రుల నాటినుండి వారసత్వంగా వస్తున్న విఆర్ఏల నియామకాలు ఒక వ్యక్తికే పట్టాదారు పేరుతో పర్మినెంట్ చేసి వారసత్వంగా ఉన్న మిగతా వారికి అన్యాయం చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వారసత్వంగా వాటాల వారీగా ఉండేదని వారు చెప్పుకొచ్చారు. గత కొద్ది రోజుల క్రితం 9- 8-2023 ఉదయం 10: 30 నిమిషాలకు వీఆర్ఏ నియమాకాలలో వారసుల మధ్య అభ్యంతరాలు ఉన్నవారు విచారణకు హాజరుకావాలని ఆర్డిఓ కార్యాలయం నుండి నోటీసు జారీ చేసినప్పటికీ వారసులమైన మేము ఆర్డీవో ముందు హాజరై మాకు ఉన్న అభ్యంతరాలు వ్యక్తం చేస్తే మీ ఉన్న వి అర్ ఏ ఉద్యోగం పోతుందని బెదిరించి ఒక వ్యక్తిపై రిజిస్ట్రేషన్ చేసుకుని మళ్లీ మీరు యధావిధిగా పని చేసుకోవచ్చని ఆర్డిఓ మమ్మల్ని మభ్యపెట్టి సంవత్సరం గడుస్తున్నా కూడా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి నెలసరి జీతాన్ని వాడుకుంటూ మిగతా వారికి అన్యాయం చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక ఆర్డిఓను కలిసి మా గోడు వెళ్ళబుచుకుంటే నాకు ఎలాంటి సంబంధం లేదంటూ ఎమ్మార్వో కే తెలుసు అంటూ సమాధానం చెబుతూ, మా విషయాన్ని పక్కదారి పట్టిస్తూ మమ్మల్ని బెదిరింపులకు గురి చేస్తున్నాడని బాధితులు పేర్కొన్నారు. మాకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య శరణ్యమని బాధితులు చెప్పుకోవడం విశేషం. కారుణ్య నియమాకల పేరుతో మా వారసుల మధ్య అభ్యంతరాలను పరిష్కరించకుండా ఆర్డిఓ ఏకపక్ష ధోరణితో ఒకే వ్యక్తినీ క్రమబార్ధికరించి మాకు అన్యాయం చేసిన ఆర్డీవో పై జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి వీఆర్ఏల క్రమబద్ధీకరణలో అవకతోకలకు పాల్పడ్డ ఆర్డీవో పై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

**ఆర్డిఓ ని కలిసిన గూర్తురు పత్తేపురం గ్రామాల బాధితులు**
షేక్ షరీఫ్, చేట్టబోయిన రామచంద్రు, సంతోష్, వెంకటయ్య, సంపత్, నిజాం, హుస్సేన్, జాని, సైదా, మోహినుద్దీన్, ఖాసిం లు ఉన్నారు.

# మృతుని కుటంబానికి పరామర్శ

**-నిత్యావసర సరుకులు అందచేత**



**తరంగాలు /కన్నాయిగూడెం,**
మండలంలోని బుట్టయిగూడెం గ్రామానికి చెందిన జాడి మల్లయ్య గారి తండ్రిగారు జాడి దుర్గయ్య గారు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం నాడు జాడి మల్లయ్య బాల్య మిత్రుల బృందం 10thక్లాస్ మేట్స్ బృందం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఒక రైస్ బ్యాగ్ తో పాటుగా నిత్యావసర సరుకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం రాజు (ఆంధ్రజ్యోతి రిపోర్టర్) , కుమ్మరి నర్సింగరావు , గాంధేర్ల సమ్మయ్య , జాడి సత్యం, జాడి జనార్ధన్, కుమ్మరి నాగయ్య తదితరులు పాల్గొన్నారు

# నూతన ధరల పట్టిక వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన

**-గౌరవ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**
మిర్యాలగూడ డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ ఫేర్ అసోసియేషన్ నూతన ధరల పట్టిక వాల్ పోస్టర్ ను గౌరవ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముడి సరుకుల ధరలు, కెమెరాల ధరలు పెరగడం వలన ఫోటోగ్రఫీ ధరలు కూడా పెంచుకున్నారని ప్రజలు అందరూ కూడ పెంచిన ధరలకు సహకరించాలని కోరారు. ఫోటోగ్రాఫర్లు కూడా యూనియన్ ధరలకు తగ్గకుండా తీసుకోవాలని, యూనియన్ కు సహకరించి యూనియన్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చక్రి, ప్రధానకార్యదర్శి పందిరి లక్ష్మణ్,కోశాధికారి చేరుపల్లి నాగార్జున్,రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రి ఎలియస్,నిడమనూరు అధ్యక్షుడు నక్క జానయ్య,వేములపల్లి అధ్యక్షుడు గంజి శ్రీనివాస్,సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిలివేరు వెంకన్న, వసంత్ చారి,పగిళ్ళ వెంకన్న,గుగులోతు పాండు,ఉపాధ్యక్షులు జలనీల రాజశేఖర్,సద్దాం హుస్సేన్,బిక్కన్ ఆలీ,బాసాని వెంకటేష్,ములుగు సంతోష్,కట్ట సంతోష్ రెడ్డి,కోట ప్రేమ్ కుమార్,బంటు శ్రీనాథ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన

**-జిల్లా వైద్య, ఆరోగ్యశాఖధికారి డాక్టర్ బి కళావతి భాయి**



**తరంగాలు/మహబూబాబాద్:**
జిల్లా వైద్య, ఆరోగ్యశాఖధికారి డాక్టర్ బి కళావతి భాయి ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి,రికార్డులను అప్డేట్ చేసుకోవాలని ఆదేశించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను 12 వారాల్లో నమోదు చేయాలని,ప్రసవాలన్నీ గవర్నమెంట్ హాస్పిటల్లో నే జరిగే విధంగా కృషి చేయాలన్నారు. కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, ఫైలేరియా, వ్యాధులు రాకుండా ఉండాలంటే ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా , దోమతెరలు వాడాలని సూచించారు. అదేవిధంగా గోపాల్ పూర్ అంగన్వాడి సెంటర్ ను రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమము, ఆర్ బి ఎస్ కే టీం గోపాల్ పురం హైస్కూల్ లో విద్యార్థిని పవిత్ర(14) పాపయ్య, కాంజినెంటల్ హార్ట్ డిసీస్ కేసును గుర్తించడం జరిగింది. పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, పర్సనల్ హైజిన్ గురించి అవగాహన కల్పించాలని,చేతులు శుభ్రపరుచుకునే విధంగా అవగాహన కల్పించాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, టాయిలెట్స్ శుభ్రంగా ఉంచుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ సి డి పి హెచ్ ఎన్ ఓ మంగమ్మ, ఆర్ బి ఎస్ కే టీం వైద్యాధికారులు డాక్టర్ సాయి లక్ష్మి, ఫార్మసిస్ట్ మరియు ఆరోగ్య కార్యకర్త, అంగన్వాడి టీచర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్న 7గురు వ్యక్తులు బైండోవర్



**తరంగాలు/ మహబూబాబాద్ :**
మహబూబాబాద్ జిల్లా ను గుడుంబా రహిత జిల్లాగా తయారు చేసే చర్యల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నర్సింహులపేట మండలం లోని వివిధ గ్రామాల పరిధిలో అక్రమంగా గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్న వారి పై కేసు నమోదు చేసి ఏడుగురు వ్యక్తులను మండల తహసిల్దార్ నాగరాజు వద్ద బైండోవర్ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో వారికీ కౌన్సిలింగ్ నిర్వహించారు. మంగళవారం, బుధవారం రెండు రోజుల్లో ఇప్పటికి 17 మంది ని బైండోవర్ చేసారు. ఈ కార్యక్రమం లో కాన్స్టేబుల్ విజయ్ తదితరులు పాల్గొన్నారు .

## సబ్సిడీ లో పరికరాల పంపిణి, ఆధునిక పరికరాల మీద అవగాహనా కార్యక్రమం

**-ముఖ్య అతిథులుగా ఛాంబర్ అఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మినేని,ఎనుమాముల సబ్ ఇన్స్పెక్టర్ రాజు**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

బుదవారం ఎనుమాముల గ్రైన్ మార్కెట్ లో మన అగ్రిటెక్ అద్వర్యం లో లబ్ది అర్జున్ కంపెనీ పరికరాలు సబ్సిడీ లో పరికరాల పంపిణి,ఆధునిక పరికరాల మీద అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మన అగ్రిటెక్ లబ్ది అర్జున్ వారి పరికరాలు టిల్లర్లు,తైవాన్ స్ప్రేయర్స్ ,బాటరీ స్ప్రేయర్స్ ,ఇతర పరికరాలు రైతులకు ఆఫర్ లో పరికరాలు పంపిణి చేస్తూ ఆధునిక పరికర మీద అవగాహనా పెట్టడం జరిగింది ఈ సందర్భంగా మన అగ్రిటెక్ ఎండీ మాట్లాడుతూ...రైతుల మేలు కొరకు తమ వంతుగా ఇలాంటి కార్యక్రమాలు చేపడుతామని ఆనందం వ్యక్తం చేసారు.ఈ అవకాశాన్ని రైతు సోదరులు ఉపయోగించుకొని వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సబ్సిడీ లో పరికరాలు తీసుకొని లబ్ది పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఛాంబర్ అఫ్ కామర్స్ చైర్మన్ బొమ్మినేని రవీందర్,డైరెక్టర్స్ ,మార్కెట్ కార్యదర్శి నిర్మల,గ్రేడ్ 2 కార్యదర్శి రాము ,మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకట్రావు,ఎనుమాముల సబ్ ఇన్స్పెక్టర్ రాజు,మన అగ్రిటెక్ సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో రుణమాఫీ గొప్ప వరం

**-ధర్మ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరావత్ రామోజీ నాయక్**

**తరంగాలు/ పాలేరు ఆర్సీ :-**



రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం గొప్ప వరం అని ధర్మ తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరావత్ రామోజీ నాయక్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు డిక్లరేషన్ హామీని నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు ఇది రైతు సంక్షేమ పథకం అని అన్నారు తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారని అన్నారు దేశ చరిత్రలో రుణమాఫీ గొప్ప వరమని కూసుమంచి మండల ధర్మ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రామోజీ నాయక్ సీఎం తెలంగాణ రేవంత్ రెడ్డి గారికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారికి మరియు పొంగులేటి శీనన్న గారికి ధన్యవాదాలు తెలియజేశారు

# నకిలీ ఉద్యోగులపై చర్యలేవి?

**-జిల్లా అధికారుల అండదండలు**
**-లోకయుక్త కోర్టు ఫిర్యాదుకు సిద్ధం**
**-పదుల సంఖ్యలో నకిలీలు ఉన్నట్టు ఆరోపణలు**
**-ఇంటిలిజెన్సీ అధికారులు ఆరా!**




**తరంగాలు/ఖమ్మం ప్రతినిధి /**

ఖమ్మం జిల్లా మహిళ శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖలో 2016-17 సంవత్సరంలో దివ్యాంగుల బ్యాక్లాగ్ కోటాలో వెలువడి నోటిఫికేషన్ లో కొందరు అభ్యర్థులు నకిలీ స్టడీ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందారు.2016 నోటిఫికేషన్లో స్టడీ సర్టిఫికెట్లు రిజెక్ట్ అయినా పసికల రాజు అనే అభ్యర్థి, 2018 సంవత్సరంలో వెలువడ్డ నోటిఫికేషన్ లో ప్రభుత్వ ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యారు. ఇదే అభ్యర్థి స్టడీ సర్టిఫికెట్లు 2016 కంటే ముందు ఏర్పడిన నోటిఫికేషన్లలో స్టడీ సర్టిఫికెట్లను అధికారులు రిజెక్ట్ చేశారు. మరో అభ్యర్థి చల్ల పద్మ 2016 సంవత్సరం నోటిఫికేషన్ లో స్టడీ సర్టిఫికెట్లు రిజెక్ట్ అయి, 2018 సంవత్సరం నోటిఫికేషన్లో భర్త ఇంటిపేరుతో, దండగల పద్మ పేరుతో స్టడీ సర్టిఫికెట్ సమర్పిస్తే అధికారులు యాక్సెప్ట్ చేసి, ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారు. ఇలా పదుల సంఖ్యలో ఖమ్మం జిల్లా మహిళ శిశు, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖలో ఉద్యోగాలు పొందారని, నిరుద్యోగుల అభ్యర్థుల నుంచి బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఇంటిలిజెన్సీ అధికారులు ఆరా!?:-**

తరంగాలు పత్రికలో వెలువడిన "దొడ్డి దారిన ఉద్యోగాలు" అనే కథనంపై ఇంటిలిజెన్సీ అధికారులు ఆరా తీశారు. ఎంతమంది అభ్యర్థులు నకిలీ స్టడీ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందరనె దానిపై ఆరా తీసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వాళ్ళు ఎక్కడెక్కడ ఉద్యోగాలు చేస్తున్నారు? ప్రభుత్వానికి సమర్పించిన స్టడీ సర్టిఫికెట్లు వివరాలు సేకరిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. దివ్యాంగ జిల్లా నాయకులు సమాచార హక్కు చట్టం -2005 ద్వారా సేకరించిన సమాచారంతో లోకయుక్తాలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తుంది.

# హరితవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /**

బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో కలిసి లక్ష్మీదేవి పల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ మోడల్ అంగన్వాడి మరుగుదొడ్లు మరియు రేగళ్ల, బావోజీ నగర్ తండాల్లో ఏర్పాటుచేసిన హరితవనాలను పరిశీలించారు. ముందుగా లక్ష్మీదేవి పల్లి మండలం ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కింద అంగన్వాడీ పాఠశాలలో చిన్నపిల్లలు మరియు గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన మోడల్ మరుగుదొడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వనమోహత్సవంలో భాగంగా రేగళ్ల మరియు బావోజి తండాల్లో హరితవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమం అని రాష్ట్రంలో అడవులను పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేగళ్ల గ్రామంలో ఖాళీగా ఉన్న 12 ఎకరాల అటవీ ప్రాంతంలో 6000 మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా నాటామని తెలిపారు. నాటిన మొక్కల్లో ఉసిరి, చింత, నేరేడు, వేప,రాగి,వెలగా, సీతాఫలం మరియు మామిడి తదితర మొక్కలు ఉన్నాయని తెలిపారు.మొక్కకు మొక్కకు మధ్యసరైన దూరము మరియు ఒక పెద్ద మొక్క తదుపరి ఒక చిన్న మొక్క ఉండే విధంగా ప్లాంటేషన్ చేయాలని అధికారులకు సూచించారు. వచ్చే బుధవారం ఉదయం 6:30 గంటలకు గ్రామంలోని యువకులతో పాటు నేను కూడా వస్తాను అందరం కలిసి నాటిన మొక్కలకు పాదులు చేద్దాం అని తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా స్థానిక అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో ప్రయోగాత్మకంగా ఉపాధి హామీ పథకం ద్వారా ఒక నీటి కుంట ఏర్పాటు చేసి అజోల్లా పంపకం చేపట్టాలని సూచించారు.అనంతరం మైలారం గ్రామంలో మునగ ప్లాంటేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మునగ పంటను వేస్తున్న వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అందుతాయని తెలిపారు. రైతులు ఒక పంట మీదనే ఆధారపడకుండా సీజన్ వారీగా పంటను పండిస్తూ, ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీదేవిపల్లి, ఎంపీ ఓ, అసిస్టెంట్ ఇంజనీర్, ఏపీవో ఈజీఎస్, గ్రామపంచాయతీ సెక్రటరీ, సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నుండి సూర్యాపేట వెళ్లే వాహనదారులకు తీరనున్న కష్టాలు






**-సూర్యాపేట హైవే పై ఎంట్రీ వద్ద ఫ్లై ఓవర్ కు మంత్రి తుమ్మల ప్రతిపాదనలు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం-సూర్యాపేట హైవే పే ఎంట్రీ వద్ద ఫ్లై ఓవర్ మంజూరి కోసం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి, నేషనల్ హైవే అథారిటీ అధికారులకు ఫ్లై ఓవర్ లేకపోవటం వల్ల జరిగే అనేక రోడ్డు ప్రమాదాలను వివరిస్తూ దానిని బ్లాక్ స్పాట్ గా గుర్తించి, ఫ్లై ఓవర్ మంజూరు చేయుటకు లేఖ రాయగా నేషనల్ హైవే అథారిటీ మంజూరు చేసింది.మంజూరయిన ఫ్లై ఓవర్ పనులను వెంటనే ప్రారంభించాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు.సూర్యాపేట నుండి దేవరపల్లి నేషనల్ హైవేలో భాగంగా నిర్మాణం చేసిన రహదారి ఎంతో సౌకర్యంగా ఉన్నప్పటికీ ఖమ్మం నుంచి సూర్యాపేట వచ్చే వాహనాలు విజయవాడ నుండి హైదరాబాద్ హైవే పై ఎంట్రీ వద్ద సూర్యాపేట వైపు వెళ్ళి ముందుకు వెళ్ళాక యూ టర్న్ తీసుకుని హైదరాబాద్ వైపు రావల్సిన పరిస్థితి ఉందని, యూ టర్న్ కష్టాలు లేకుండా ఫ్లై ఓవర్ నిర్మాణం చేస్తే వాహనదారులు సులువుగా ప్రయాణం చేసే సౌకర్యం ఉంటుందనీ మంత్రి తుమ్మల చొరవ తీసుకొని కేంద్రమంత్రి గడ్కరి తో ఫ్లై ఓవర్ నిర్మాణంపై చర్చించి సత్వరమే పనులు చేపట్టాలని కోరారు. ప్రయాణంలో సౌకర్యంతో పాటు ఎలాంటి యాక్సిడెంట్ లు జరగకుండా ఉండటం కోసం ఫ్లై ఓవర్ ఉపయోగకరంగా ఉంటుందని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు. జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా దీనిని బ్లాక్స్ స్పాట్ గా గుర్తించి ఫ్లైఓవర్ నిర్మించడం వలన అనేక ప్రమాదాలు నివారించగలుగుతామని, ఈ ఫ్లై ఓవర్ నిర్మాణ మంజూరికి సహకరించిన నేషనల్ హైవే అథారిటీ అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

## పదవీ విరమణ పొందిన ఎస్సైలను ఘనంగా సత్కరించిన

**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**



**తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి :**

పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సైలు ఖాజా నసీరుద్దీన్ మరియు శ్రీనివాసరావు లను ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.కొత్తగూడెం 3టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న ఖాజా నజీరుద్దీన్ మరియు జిల్లా షీ టీం నందు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాసరావు ఈ రోజుతో పోలీసు శాఖలో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది.గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ఇద్దరు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులకు వివరాలను అడిగి తెలుసుకున్నారు.తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని తెలిపారు.భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు.పదవీ విరమణ పొందిన ఇద్దరు అధికారులు పోలీసు శాఖలో తమ అనుభవాలను ఎస్పీ గారితో పంచుకున్నారు.అనంతరం జిల్లా పోలీసు శాఖలో వారు అందించిన సేవలకు గాను ఎస్పీ గారు వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వర్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు,షీ టీం ఎస్సై రమాదేవి మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

# బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు

## ఈ నగరాల్లో ట్రయల్ రన్

ప్రభుత్వ సంస్థ తన బీఎస్ఎన్ఎల్ 4G నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు వేగంగా పని చేస్తోంది. అదే సమయంలో జియో, ఎయిర్‌టెల్ 5జీ నెట్‌వర్క్‌ను అందిస్తున్నాయి. అయినప్పటికీ బీఎస్ఎన్ఎల్ ప్రభుత్వ టెలికాం కంపెనీని మార్చగల గొప్ప ఒప్పందాన్ని పొందింది. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ కంపెనీ మొబైల్ టవర్‌ను ఉపయోగించి 5G సేవ అందించనుంది. ఇది జియో, ఎయిర్‌టెల్ కంపెనీల టెన్షన్‌ని మరింత పెంచబోతోంది. అలాగే, మొబైల్ వినియోగదారులు తక్కువ ధరలో హై స్పీడ్ డేటా, కాలింగ్ సౌకర్యాన్ని పొందవచ్చని భావిస్తున్నారు.మొదట ఈ నగరాల్లో.. బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను ఉపయోగించి 5G సేవలను అందించడానికి సిద్ధమవుతున్న బీఎస్ఎన్ఎల్‌తో దేశీయ టెలికాం స్టార్టప్ కంపెనీ చర్చలు జరుపుతోంది. ఇందుకోసం ట్రయల్ సర్వీస్‌ను ప్రారంభించాలని కంపెనీ ప్లాన్ చేసింది. ఈ ట్రయల్




ఒకటి నుండి మూడు నెలల్లో ప్రారంభమవుతుంది. ఇది పబ్లిక్ కాని నెట్‌వర్క్‌లపై దృష్టి పెడుతుంది. ఈ ప్రాజెక్ట్ కింద బీఎస్ఎన్ఎల్ హోల్డింగ్ 700 MHz బ్యాండ్‌ను మొదట ఉపయోగించబడుతుంది. ఈ 5 G ట్రయల్ ఢిల్లీ, బెంగళూరు, చెన్నై వంటి ప్రదేశాలలో నిర్వహించనుంది.ఏ ప్రదేశంలో ట్రయల్‌విచారణ జరుగుతుంది 5G ట్రయల్స్ నిర్వహించబడే ప్రదేశాలలో ఢిల్లీ, బెంగళూరు, చెన్నైలలోని ప్రముఖ ప్రదేశాలు ఉన్నాయి. కన్నాట్ ప్లేస్ – ఢిల్లీ ,ప్రభుత్వ ఇండోర్ కార్యాలయం – బెంగళూరు,ప్రభుత్వ కార్యాలయం – బెంగళూరు,సంచార్ భవన్ - ఢిల్లీ, జేఎన్‌యూ క్యాంపస్ – ఢిల్లీ ,ఐఐటీ – ఢిల్లీ ,ఇండియా హాబిటాట్ సెంటర్ – ఢిల్లీ ఎంచుకున్న ప్రదేశం –గురుగ్రామ్ ,ఐఐటీ – హైదరాబాద్ 5 G ట్రయల్‌కు బీఎస్ఎన్ఎల్ పూర్తి మద్దతును అందిస్తుంది. ఇందుకోసం స్పెక్ట్రమ్, టవర్లు, బ్యాటరీలు, విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కంపెనీ సిద్ధంగా ఉంది. వాయిస్ ఆఫ్ ఇండియన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఎంటర్‌ప్రైజెస్ ( VoICE ) ప్రకారం, పబ్లిక్ ఉపయోగం కోసం 5 G ట్రయల్స్ అందించడానికి కంపెనీ సిద్ధంగా ఉంది. ఈ విషయమై బీఎస్ఎన్ఎల్ సీఎండీతో VoICE సమావేశమైంది.

## వయనాడ్ ఘటనపై విచారం వ్యక్తం చేసిన గౌతం అదానీ..

### -సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.5కోట్ల విరాళం



కేరళ వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో వందలాదిమంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతున్న కొద్ది మృతుల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. ఈ ఘటనపై ప్రముఖ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ విచారం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.5కోట్ల విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన ట్వీట్ చేశారు. వయనాడ్‌లో సంభవించిన విపత్తు అనేకమంది ప్రాణాలను బలితీసుకోవడం తన మనసును కలచివేసిందన్నారు. కష్ట సమయంలో అదానీగ్రూప్ కేరళకు సంఘీభావం ప్రకటిస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కేరళ సర్కారు చేపడుతున్న సహాయక చర్యలకు మద్దతుగా రూ.5కోట్ల విరాళం అందిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ నెల 30న వయనాడ్‌లో భారీగా కొండచరియలు విరిగిపడిన విషయం తెలిసిందే. ఘటనలో ఇప్పటి వరకు మృతి చెందిన వారి సంఖ్య 200 దాటింది.ఇప్పటి వరకు 270 మృతదేహాలను వెలికి తీసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇప్పటి వరకు 89 మృతదేహాలను గుర్తించగా.. మరో 143 మృతదేహాలకు పోస్టుమార్టం ప్రక్రియ పూర్తయ్యింది. ఇందులో 32 మృతదేహాలకు బంధువులకు అప్పగించారు. ఇంకా శిథిలాల కింద చిక్కుకుపోయి ఉంటారనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనలో గాయపడ్డ వారిని ఆసుప్రతికి తరలించగా చికిత్స పొందుతున్నారు. మరో వైపు ప్రకృతి ప్రకోపానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శిథిలాల కింద వందల సంఖ్యలో చిక్కుకుపోగా.. గల్లంతైన వారికోసం డ్రోన్లు, జాగిలాలతో అన్వేషిస్తున్నారు. ఈ క్రమంలో శిక్షణ పొందిన ఆర్మీ శునకాలను సైతం రంగంలోకి దింపారు. బెల్జియన్ మాలినోయిస్, లాబ్రడార్, జర్మన్ షెపర్డ్ జాతికి చెందిన స్నిఫర్ డాగ్‌లను సంఘటనా స్థలానికి తరలించారు. మానవ అవశేషాలతోపాటు మట్టిలో కూరుకుపోయిన వారి శ్వాసను సైతం పసిగట్టగలిగే సామర్థ్యం వాటికి ఉన్నది.

## త్వరలోనే స్టాక్ మార్కెట్‌లో ఓలా ప్రవేశం..

### ఒక షేర్ ధర ఎంతో తెలుసా..?

భారతదేశంలోని ఈవీ రంగంలో ఓలా ఎలక్ట్రిక్ ప్రస్తుతం అగ్రస్థానంలో ఉంది. ముఖ్యంగా ఈవీ స్కూటర్ల అమ్మకాల్లో ఓలా స్కూటర్లు తమ మార్క్‌ను చూపుతున్నాయి. అయితే గత కొన్ని రోజులుగా ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ విస్తరణలో భాగంగా ఐపీఓకు వెళ్ళుందని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. వారి అంచనాలను నిజయం చేస్తూ ఓలా ఎలక్ట్రిక్ తన స్టాక్ మార్కెట్ అరంగేట్రానికి ముందు తన షేర్ల ధరలను వెల్లడించింది. ఓలా బ్రాండ్ తన షేర్ల ధరను రూ.72 నుంచి రూ.76 మధ్యలో ఉంచే అవకాశం ఉందని, మార్కెట్ నిపుణులు అంచనా వస్తున్నారు. ఓలా ఐపీఓ ఆగస్టు 1 నుంచి ఆగస్టు 6 మధ్య సబ్ స్క్రిప్షన్ల కోసం అందుబాటులో ఉంటుంది. అయితే ఓలా ఐపీఓ భారతదేశంలో 2024లో అతి పెద్ద ఐపీఓల్లో ఒకటిగా





ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓలా ఐపీఓ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఓలా ఎలక్ట్రిక్ ఐపీఓ ఫిడిలిటీ, నోమురా, నార్వెస్ బ్యాంక్ అలాగే అనేక భారతీయ మ్యూచువల్ ఫండ్ల నుంచి పెట్టుబడిదారుల బిడ్లను తీసుకుంటుందని రాయిటర్స్ నివేదిక పేర్కొంది. ఓలా ఎలక్ట్రిక్ ఐపీఓలో 5,500 కోట్ల వరకు తాజా షేర్ విక్రయాలతో పాటు దాని ప్రమోటర్లు మరియు ప్రస్తుత వాటాదారుల ద్వారా 645.56 కోట్ల విలువైన 8,49,41,997 షేర్ల ఆఫర్ ఫర్ సేల్ ఉన్నాయి. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారులు మార్కెట్ నుంచి నిధులను సేకరించేందుకు కొత్త షేర్లను జారీ చేస్తున్నారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అలాగే ఓలా ఎలక్ట్రిక్ తన ఐపీఓలో 10 శాతం రిటైల్ ఇన్వెస్టర్ల కోసం రిజర్వ్ చేయనుంది. ఓలా ఎలక్ట్రిక్ ఆర్అండ్‌డీలో భారీగా పెట్టుబడులు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. కేవలం ఎలక్ట్రిక్ స్కూటర్లను ప్రవేశ పెట్టడం ద్వారా కాకుండా డొమైన్లో బహుముఖ విధానాన్ని అనుసరించడం ద్వారా భారతీయ ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్లో అగ్రగామిగా నిలవాలని ఓలా లక్ష్యమని ఓలా ప్రతినిధులు చెబుతున్నారు.

# పీవీ సింధు ఫేక్ ప్రొఫైల్ క్రియేట్ చేశా..

### -మను బాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు!

భారత మహిళా షూటర్ మను బాకర్ సరికొత్త చరిత్రను లిఖించింది. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా ఈ హరియాణా అమ్మాయి రికార్డుల్లో నిలిచింది. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం గెలిచిన 22 ఏళ్ల మను.. అదే వేదికపై సహచరుడు సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. రెండు పతకాలు సాధించిన మను తాజాగా ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించింది. భారత స్టార్ షట్లర్ పీవీ సింధు కోసం తాను ఓ ఫేక్ ప్రొఫైల్‌ను క్రియేట్ చేశానని తెలిపింది. 'భారత క్రీడా చరిత్రలో గొప్ప వారి గురించి నేను ఎప్పుడూ తెలుసుకుంటూనే ఉంటా. ప్రస్తుత తరంలో పీవీ సింధు, నీరజ్ చోప్రా బాగా



తెలుసు. ఇద్దరు గొప్ప అథ్లెట్స్. వారి శ్రమను అభినందించలేకుండా ఉండలేం. ఓ సమయంలో నేను పీవీ సింధు కోసం ఫేక్ ప్రొఫైల్‌ను క్రియేట్ చేశా. కొందరు అనుచిత వ్యాఖ్యలు చేస్తుండటంతో వారి నుంచి ఆమెను డిఫెండ్ చేయడానికి ఫేక్ ప్రొఫైల్ క్రియేట్ చేశా. నెటిజన్లకు కౌంటర్ ఇస్తూ అడ్డుకొనేందుకు ప్రయత్నించా' అని మను బాకర్ తెలిపింది.ఈ అంశంపై తాజాగా తెలుగు తేజం పీవీ సింధు స్పందించింది. 'మీ మంచి మనసుకు ధన్యవాదాలు. రెండు ఒలింపిక్ పతకాల క్లబ్‌లోకి మను బాకర్‌కు స్వాగతం. మేం కూడా నీ మార్గంలోనే ఉన్నాం' అని సింధు పేర్కొన్నారు. పీవీ సింధు నేడు బరిలోకి దిగనుంది. మహిళల సింగిల్స్ పోటీలో క్రిస్టిన్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం జరగనుంది. ఇందులో విజయం సాధిస్తే క్వార్టర్స్‌కు చేరుకుంటుంది.

## పతకానికి చేరువలో భారత బాక్సర్ లవ్లీనా..!

భారత మహిళా బాక్సర్, ఒలింపిక్ మెడలిస్ట్ లవ్లీనా బోర్గొహైన్ మరోసారి సత్తా చాటింది. పారిస్ ఒలింపిక్స్ 2024లో మహిళల బాక్సింగ్ 75 కేజీల విభాగంలో క్వార్టర్ ఫైనల్స్ చేరి మెడల్‌కు అడుగు దూరంలో నిలిచింది. క్వార్టర్ ఫైనల్లో లవ్లీనా విజయం సాధిస్తే బ్రాంజ్ మెడల్ ఖాయం అవుతోంది. బాక్సింగ్‌లో సెమీఫైనల్ చేరిన ఇద్దరు అథ్లెట్లకు బ్రాంజ్ మెడల్స్ ఇస్తారనే విషయం తెలిసిందే. మిగతా ఈవెంట్లలా బాక్సింగ్‌లో కాంస్య పోరు నిర్వహించరు. బుధవారం జరిగిన ప్రిక్వార్టర్స్‌లో లవ్లీనా బోర్గొహైన్ 5-0తో నార్వే బాక్సర్ సున్నివా హోఫ్‌స్టాడ్‌పై విజయం సాధించింది. మ్యాచ్ ఆసాంతం పూర్తి ఆధిపత్యం చెలాయించిన లవ్లీనా.. తన పంచ్ పవర్‌తో ప్రత్యర్థిని చిత్తు చేసింది. ముఖ్యంగా తన డిఫెన్సివ్ టెక్నిక్‌తో జడ్జీలను ఆకట్టుకుంది. టోక్యో ఒలింపిక్స్ 2020లో 69 కేజీల విభాగంలో తలపడిన లవ్లీనా బ్రాంజ్ మెడల్‌తో సత్తా



చాటింది. ఈ సారి 75 కేజీల విభాగంలో 8వ సీడ్‌గా బరిలోకి దిగిన లవ్లీనా రెండో పతకంపై గురి పెట్టింది. ఆదివారం(ఆగస్ట్ 4) జరిగే క్వార్టర్ ఫైనల్లో లవ్లీనా బోర్గొహైన్.. చైనా టాప్ సీడ్ బాక్సర్, టోక్యో సిల్వర్ మెడలిస్ట్ లి కియాన్‌తో తలపడనుంది. లవ్లీనా కంటే లి కియాన్‌కు మెరుగైన రికార్డ్ ఉంది. ఈ ఒక్క మ్యాచ్ గెలిస్తే రెండు ఒలింపిక్స్ మెడల్స్ సాధించిన తొలి బాక్సర్‌గా లవ్లీనా చరిత్రకెక్కుతుంది. మహిళల సింగిల్స్ టేబుల్ టెన్నిస్‌లో భారత ప్లేయర్, తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ రౌండ్ 16లోకి దూసుకెళ్లింది. బుధవారం జరిగిన రౌండ్ 32 మ్యాచ్‌లో శ్రీజ 4-2 తేడాతో సింగపూర్ ప్లేయర్ జియాన్‌ను ఓడించింది. మొత్తం 6 సెట్ల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీజ 9-11, 12-10, 11-4, 11-5, 10-12, 12-10 తేడాతో శ్రీజ విజయం సాధించింది. తొలి సెట్‌ను తృటిలో చేజార్చుకున్న శ్రీజ.. రెండో సెట్‌లో పోరాడి గెలిచింది. మూడు, నాలుగు సెట్లలో మాత్రం శ్రీజ అవోకగా విజయం సాధించింది. ఐదో సెట్‌లో సింగపూర్ ప్లేయర్ విజయం సాధించగా.. చివరి సెట్‌లో శ్రీజ గెలుపొందింది. ఈ గెలుపుతో ఒలింపిక్స్ రౌండ్ 16లోకి ప్రవేశించిన రెండో భారత క్రీడాకారిణిగా శ్రీజ రికార్డ్ సాధించింది. ఇప్పటికే మనికా బాత్రా రౌండ్ 16కు అర్హత సాధించిన విషయం తెలిసిందే.

# స్పోర్ట్స్

## మా కుర్రాళ్ల ఆటే ఆకర్షించింది: సూర్య

తాను వేసిన చివరి ఓవర్ మ్యాజిక్ కంటే.. కుర్రాళ్లు ఆడిన ఆటతీరే బాగా ఆకర్షించిందని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 200లకు పైగా స్కోర్లు చేసి విజయం సాధిస్తే ఎలా సంబరపడతామో.. 70 పరుగులకే సగం వికెట్లను




కోల్పోయినా ఏమాత్రం వెనుకడుగు వేయకుండా ఆటను ఆస్వాదించాలన్నాడు. తాను కేవలం కెప్టెన్‌గా ఉండటానికి రాలేదని, నాయకుడిగా ఉండాలనేదే తన కోరిక అని చెప్పాడు. మంగళవారం రాత్రి శ్రీలంకతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత్ సూపర్ ఓవర్లో విజయం సాధించింది. ఈ మ్యాచ్ విజయంలో సూర్య కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ%ొ% 'చివరి ఓవర్ మ్యాజిక్ కంటే మా కుర్రాళ్లు బ్యాటింగ్ చేసిన ఆటతీరే నన్ను ఆకర్షించింది. బ్యాటింగ్‌లో 30/4, 48/5 స్కోరు సమయంలో మా కుర్రాళ్లు బాగా ఆడడంతో ప్రత్యర్థిపై పోరాడే అవకాశం మాముందుంది. ఈ పిచ్‌పై 140 పరుగులను కాపాడుకోవడం పెద్ద కష్టమేం కాదు. మేము ఫీల్డింగ్ చేసే సమయంలో మా ప్లేయర్స్‌కు ఒకటే చెప్పా. గంటన్నరలో చివరి నిమిషం వరకూ మనస్సును నిమగ్నం చేస్తే విజయం సాధించవచ్చని చెప్పాను. 200ం స్కోర్లు చేసి విజయం సాధిస్తే ఎలా సంబరపడతామో.. 70 పరుగులకే సగం వికెట్లను కోల్పోయినా ఏమాత్రం వెనుకడుగు వేయకుండా ఆటను ఆస్వాదించాలి. అప్పుడే జీవితం సమతూకంగా అనిపిస్తుంది' అని అన్నాడు. మా యువ ఆటగాళ్లకు ఆత్మవిశ్వాసం చాలా ఎక్కువ. దీంతో నా పని తేలికైంది. గ్రౌండ్‌లో, డ్రెస్సింగ్ రూమ్‌లో పాజిటివ్ దృక్పథం ఉంది. గత మ్యాచ్‌కు ముందే కొందరికి విశ్రాంతి ఇస్తామని చెప్పాం. అందరికీ అవకాశం రావాలంటే అలా చేయాల్సిందే. సహచరుల కోసం ప్రతి ఒక్కరూ తమ స్థానాలను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. నేను ఎప్పుడూ బ్యాటింగ్‌కు వెళ్లినా కాస్త ఒత్తిడిగా భావిస్తా. ఒక్కసారి కుదురుకుంటే.. ఆటను ఆస్వాదిస్తా. నేను కేవలం కెప్టెన్‌గా ఉండటానికి రాలేదు, నాయకుడిగా ఉండాలనేదే నా కోరిక. సహచర ఆటగాళ్లకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఫలితం రాబట్టేందుకు ప్రయత్నిస్తుంటా' అని సూర్యకుమార్ చెప్పుకొచ్చాడు.




# ఏంటి 'దేవర' ఇది నిజమేనా.. మీ సినిమా రిలీజ్ 2031లోనా?

ఆర్ఆర్ఆర్ తరువాత టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ నటించిన ఏ చిత్రం ఇప్పటి వరకు విడుదల కాలేదు. ప్రస్తుతం ఈ నందమూరి వారసుడు కొరటాల శివ దర్శకత్వంలో దేవర చిత్రంలో నటిస్తున్నాడు. ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకంపై నందమూరి కళ్యాణ్‌రామ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. జాహ్నవి కపూర్ కథానాయికగా నటిస్తున్నారు. ఆమెకు తెలుగులో ఇదే తొలిచిత్రం. అక్టోబర్ 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.అయితే ఇది కేవలం దేవర పార్ట్-1 మాత్రమే. పార్ట్-2 విషయాలు ప్రకటించలేదు మేకర్స్%ా% ఇదిలా వుండగా ఎన్టీఆర్ భవిష్యత్ సినిమాలు అనగా 2031 వరకు ఆయన సినిమాల ప్లానింగ్ రెడీగా వుందట. ఇందులో ఓ సినిమా ప్లానింగ్ చూస్తే ఎవరికైనా షాకింగ్‌గా వుండాల్సిందే. ఎందుకంటే తదుపరి సినిమా ప్లానింగ్‌నే సరిగ్గా చెప్పలేని ఈ రోజుల్లో ఎన్టీఆర్ ఓ ప్రాజెక్ట విషయాలు చూస్తే.. అందరూ ఏమీ ప్లానింగ్ ఏమీ ప్లానింగ్ అనక మానరు. వివరాల్లోకి వెళితే నానితో తెరకెక్కించిన హాయ్ నాన్న సినిమాతో దర్శకుడిగా తన ప్రతిభ చూపిన శౌర్య దర్శకత్వంలో ఎన్టీఆర్ ఓ సినిమాలో నటిండానికి అంగీకరించాడట. 2026లో షూటింగ్ మొదలయ్యే ఈ సినిమా రెండు పార్ట్‌లుగా చిత్రీకరించబోతున్నారని తెలిసింది. ఇందులో మొదటి పార్ట్‌ను 2028లో విడుదల చేసి 2031లో రెండో పార్ట్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. అయితే ఈ లోపు ఎన్టీఆర్ దేవర పార్ట్ 2తో పాటు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ అనే సినిమా చేయ్యబోతున్నాడు. ఈ రెండు సినిమాల తరువాత శౌర్య సినిమా సెట్స్ మీదకు వెళ్లే అవకాశం వుంది. అయితే ఇది ప్రస్తుతానికి ఎన్టీఆర్ 2031 వరకు సినిమాల షెడ్యూల్. అయితే ఇందులో ఏ మాత్రం షూటింగ్ డిలే జరిగినా ఈ షెడ్యూల్ 2032 వరు జరిగే అవకాశం వుంది. అయితే ఈలోపు ఎన్నో పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి అంటున్నారు సినీ జనాలు.




# అమ్మాయిలా సరిగ్గా డ్రెస్ ఎందుకు వేసుకోలేదు..

### ఇంట్రెస్టింగ్‌గా కీర్తి సురేశ్ రఘు తాతా ట్రైలర

నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తి సురేశ్ ( Keerthy Suresh ) ప్రధాన పాత్రలో నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ రఘు తాతా సుమన్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. రఘు తాతా నుంచి ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్ నెటిజన్లను ఇంప్రెస్ చేస్తోంది. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. నీవెందుకు అమ్మాయిలా సరిగ్గా డ్రెస్ వేసుకోలేదని కీర్తిసురేశ్‌ను అడుగుతుంటే.. సరైన అమ్మాయి కాబట్టే నాకు ఆసక్తి లేదంటోన్న డైలాగ్స్‌తో షురూఅయింది ట్రైలర్.మొదట అమ్మాయిలా ఎలా ప్రవర్తించాలో నేర్చుకో అని కీర్తిసురేశ్‌కు ఉన్నతాధికారి చెప్తున్నాడు. మరోవైపు రవీంద్ర విజయ్, కీర్తిసురేశ్ లవ్ ట్రాక్‌తోపాటు కీర్తిసురేశ్ హిందీ నేర్చుకునే సన్నివేశాలతో సాగుతున్న ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. హిందీ రాని తమిళ అమ్మాయి ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొందనే నేపథ్యంలో ఆసక్తికరంగా ట్రైలర్‌ని కట్ చేశాడు. మరోవైపు కీర్తి సురేశ్ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ లో క్యాడెట్ శిక్షణ పొందుతున్న సీన్లతో షురూ అయిన టీజర్‌లో మాస్టర్ హిందీలో శిక్షణ ఇస్తుండగా.. నాకు హిందీ రాదు తమిళంలో చెప్పండి సార్ అంటోంది కీర్తిసురేశ్. హిందీ పరీక్ష రాస్తేనే ఉద్యోగంలో ప్రమోషన్ వస్తుంది అంటే దాన్ని కీర్తి సురేశ్ తిరస్కరిస్తుంది. రఘుతాతా తమిళ ప్రజలపై హిందీని రుద్దడం చుట్టూ తిరుగనున్నట్టు టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. ఈ మూవీని కేజీఎఫ్, సలార్ లాంటి బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీలను తెరకెక్కించిన పాపులర్ బ్యానర్ హొంబలే ఫిల్మ్స్ తెరకెక్కిస్తోండంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రంలో ఎంఎస్ భాస్కర్, రవీంద్ర విజయ్, దేవదర్శిని, రాజీవ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి షాన్ రోల్డన్ సంగీతం అందిస్తున్నాడు.



# డిఫరెంట్ రోల్స్ ట్రై చేస్తున్న బాలీవుడ్ క్యూటీ.!

### - అలియా భట్ పర్సనల్ లైఫ్..

ప్రొఫెషనల్ కెరీర్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న అలియా భట్, కథ కోసం ఎంత కష్టమైనా రెడీ అంటున్నారు. ప్రజెంట్ రెండు ఇంట్రస్టింగ్ సినిమాల్లో నటిస్తున్న ఈ బ్యూటీ, ఆ రెండు సినిమాల కోసం స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకుంటున్నారు. పర్సనల్ లైఫ్‌ను పక్కన పెట్టి పూర్తిగా సినిమా కోసమే టైమ్ కేటాయిస్తున్నారు.ప్రస్తుతం జిగ్రా, ఆల్ఫా సినిమాల్లో నటిస్తున్నారు అలియా భట్. ఈ రెండు లేడీ ఓరియంటెడ్ మూవీసే కావటంతో ఎక్కువ టైమ్ సెట్‌లోనే గడుపుతున్నారు.దీనికి తోడు పర్ఫెక్షన్ కోసం స్పెషల్ ట్రైనింగ్స్ కూడా తీసుకుంటున్నారు. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కుతున్న ఆల్ఫా మూవీలో లేడీ స్పైగా నటిస్తున్నారు అలియా.ఈ సినిమాలో యాక్షన్ సీన్స్‌లో నటించేందుకు కొద్ది రోజులుగా స్టంట్స్, యాక్షన్ సీన్స్‌లో ట్రైనింగ్ తీసుకుంటున్నారు.ఫైట్ సీన్స్‌లో ప్రొఫెషనల్‌గా కనిపించేందుకు కష్టపడుతున్నారు. సెట్స్ మీద ఉన్న మరో మూవీ జిగ్రా కోసం కూడా ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొంటున్నారు అలియాఈ సినిమాలో ఓ సన్నివేశంలో బాస్కెట్‌బాల్ ఆడాల్సి రావటంతో.. ఆ ఒక్క సీన్ కోసం బాస్కెట్ బాల్ నేర్చుకుంటున్నారు.

# గేమ్ ఛేంజర్ నుంచి కియారా పోస్టర్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతోన్న పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాతలు దిల్ రాజు , శిరీష్ ఈ మూవీని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ట్రిపుల్ ఆర్ వంటి సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ మూవీ తర్వాత రామ్ చరణ్ నటిస్తోన్న సినిమా అవడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన జరగండి అనే పాటను మంచి హైప్‌ను తీసుకువచ్చాయి. తాజాగా బుధవారం చిత్ర హీరోయిన్ కియారా అద్వాని పుట్టిన రోజును పురస్కరించుకుని 'గేమ్ చేంజర్' సినిమా నుంచి కియారా అద్వాని లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేస్తూ మా జాబిలమ్మకు జన్మదిన శుభాకాంక్షలు అంటూ పోస్టర్ విడుదల చేశారు. ఇదిలాఉండగా ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉండగా డిసెంబర్‌లో ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రముఖ తమిళ దర్శకుడు జిగర్తాండ పేమ్ కార్తీక్ సుబ్బరాజ్ ఈ సినిమాకు కథ అందించడం విశేషం. తమన్ సంగీతం అందిస్తున్నాడు.




Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com